# నినాదం

బుధవారం
25 మార్చి 2026

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం




## ఆధునిక సాంకేతిక వ్యవసాయం సులభతరం

### రైతులకు డ్రోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### సాంకేతిక పరికారాలతో, రైతుల శ్రమకు ఉపశమనం

**చేవెళ్ళ మార్చి 24(నినాదం):-** వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతో ఏర్పాటు చేసిన డ్రోన్ ను ఉపయోగించడం వలన, రైతుకి సులభతరం అవుతుందని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (షాబాద్ రైతు ఫుడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్)కు రాయితీపై అగ్రికల్చర్ డ్రోన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి డ్రోన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పురుగుల మందులు, ఎరువుల పిచికారీ సులభతరం చేయడం, సమయం, ఖర్చు ఆదా చేయడం, రైతులకు ఆదాయం పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి గుడిమల్ల పిఏస్పీఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరీ రాములు,షాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి పడాల ప్రభాకర్, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పి సి ఎస్ మాజీ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్,మాజీ సర్పంచ్ రవీందర్, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల రైతులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకురావాలి

### ఇందిరమ్మ ఇళ్లకు నిధులు తగ్గించడం దారుణం. . . ఆటో డ్రైవర్లనూ విస్మరించారు

### అసెంబ్లీలో పలు అంశాలను ప్రస్తావించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 24 (నినాదం) :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని నిజామాబాద్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ గుప్త డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళవారం పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. గత సంవత్సరం బడ్జెట్లో 6 గ్యారంటీలకు రూ.56,083 కోట్లు కేటాయిస్తే.. ఈసారి మాత్రం 50,713 కోట్ల కే పరిమితం చేసిందన్నారు. సుమారు 5,370 కోట్లు కోత విధించిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకొస్తామని స్వయంగా రాహుల్ గాంధీ ప్రకటించారని చెప్పారు. ప్రస్తుతం కేటాయించిన నిధులు కూడా



పూర్తిగా ఖర్చు చేస్తారని నమ్మకం తమకు లేదన్నారు. ఎందుకంటే గత సంవత్సరం 49,315 కోట్లు కేటాయింపులు చేసి 24 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. అలాగే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మల్లో నిర్మిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం బడ్జెట్ లో మాత్రం నిధులను భారీగా కోత విధించిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం గత సంవత్సరం 12,571 కోట్లు కేటాయిస్తే ఈసారి మాత్రం కేవలం 5500 కోట్లు కేటాయించడం దారుణం అన్నారు. సుమారు 7 వేల కోట్లు కోత విధించిందన్నారు. మరో విచిత్రం ఏమిటంటే గత మూడు బడ్జెట్లలో కూడా ఇందిరమ్మ ఇళ్ల కోసం కేటాయించిన నిధుల్లో కేవలం 300 కోట్లు మాత్రమే తెలిపారు. ఉచిత బస్సు పథకం ద్వారా వేలాదిగా నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని స్వయంగా ప్రభుత్వమే ప్రకటించిందని చెప్పారు. కానీ ఈ బడ్జెట్లో ఆటో డ్రైవర్లకు మొండి చేయి చూపించిందన్నారు. ఏడాదికి రూ.12 వేల భృతి, కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి విస్మరించారన్నారు. అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని అన్నారు. అలాగే ఎస్సీ సంక్షేమానికి గత సంవత్సరంలో 40 వేల కోట్లు నిధులు కేటాయించగా ఈసారి 11 వేలకు పరిమితం చేయడం దారుణం అన్నారు. ఏది ఏమైనా ప్రస్తుత బడ్జెట్ నిరాశ కలిగించిందని తక్షణమే సవరణ చేయాలన్నారు.

# గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలి

### యువతకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం... కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరు దయాకర్రెడ్డి..!

**పాలేరు మార్చి 24( నినాదం)** గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు తుంబూరు దయాకర్రెడ్డి సూచించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల స్థాయి లో జరిగే పోటీలకు పెద్ద మెత్తంలో జట్లులు పాల్గొన్నారు. నేలకొండపల్లి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గ్రామీణ స్థాయిలో పోటీలు నిర్వహించటం వలన వారిలో ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. యువత, విద్యార్థులకు చదవు తో పాటు క్రీడలు చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న యువత క్రీడల పట్ల ఆసక్తి ఉందని గ్రహించినట్లు తెలిపారు. నేలకొండపల్లి లో మిని స్టేడియం ఏర్పాటు కు తన వంతుగా అవసరమైన సహాయం చేస్తానని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టి కి తీసుకెళ్లి ఏర్పాటు





కు కృషి చేస్తానని అన్నారు. గ్రామీణ స్థాయి లో నాలుగు జిల్లాల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నిర్వహకులు వార్డు సభ్యుడు కొడిరెక్క వినోద్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోదాలి గోవిందరావు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, వెంకన్న, పసుపులేటి ఉపేందర్, బొందయ్య, మైశా శంకర్, రాయపూడి రోహిత్, జెర్రిపోతుల సత్యనారాయణ, దోసపాటి శేఖర్, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కడియాల నరేష్, నల్లాని మల్లిఖార్జునావు.. వివిధ పంచాయతీ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# తుదిదశకు గౌరవెల్లి కాలువ... రైతులతో ఆర్డీఓ సమావేశం

**భీమదేవరపల్లి, మార్చి 24 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో గౌరవెల్లి రిజర్వాయర్‌కు సంబంధించిన కుడి కాలువ భూసేకరణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో మల్లారం, ముత్తారం, ముల్కనూర్ గ్రామాలకు చెందిన రైతులతో మంగళవారం హనుమకొండ ఆర్డీఓ రమేష్ రాథోడ్ తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ, భూమిని కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నుంచి ఒక ఎకరాకు రూ.18 లక్షల 60 వేల పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఏవైనా అభ్యంతరాలు లేదా సమస్యలు





ఉంటే తహసీల్దార్ కార్యాలయం లేదా ఆర్డీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డీఈఈ చైతన్య, తహసీల్దార్ రాజేష్, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌లో అదనపు ట్రాన్స్‌పార్మర్‌లు ప్రారంభం

**కమలాపూర్ మార్చి 24 (నినాదం)** మండలంలోని శనిగరం 33/11 కెవి విద్యుత్ సబ్స్టే షన్ లో ఉన్న 5ఎం వి ఎ ట్రాన్స్ పార్మర్ కు అదనంగా మరో 5ఎం వి ఎ ట్రాన్స్ పార్మర్ ను మంగళవారం హనుమకొండ జిల్లా ఎస్ ఈ మధుసూదన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ఈ అదనపు ట్రాన్స్ పార్మర్ వల్ల శనిగరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న శనిగరం,గోపాలపూర్, మాదన్నపేట,లక్ష్మీపూర్, నెరేళ్ల గ్రామాల రైతులకు, విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. అదేవిధంగా రైతులకు,ప్రజలకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలన్నారు. అందుకు విద్యుత్ సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు డి ఈ లు విజేందర్ రెడ్డి, మల్లికార్జున్,ఏ డి



ఈ లు వంశీకృష్ణ, విజయ్,విశ్వప్రసాద్, ఎ ఈలు రాములు,మోహన్,విద్యుత్ కాంట్రాక్టర్ పోరండ్ల రమేష్ ,కమలాపూర్ ,శనిగరం సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఐఎన్‌టిఎస్ఓ పరీక్షలో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య విద్యార్థులు

### బహుమతులను ప్రధానం చేసిన ఎమ్మెల్యే చైర్పర్సన్

**చేవెళ్ల మార్చి 24 (నినాదం):** జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు, ఎమ్మెల్యే శ్రీ కాలే యాదయ్య చేవెళ్ళ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ దేవర సమత వేంకట రెడ్డి మాజీ సర్పంచ్ కౌన్సిలర్ శైలజ అగిరెడ్డి బహుమతులు అందజేశారు. వారిలో, మొదటి బహుమతి – కె. సాక్షిత, రెండవ బహుమతి – కె. కౌశిక్ గౌడ్ మరియు మూడవ బహుమతి – జి. తనిష్ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య మేడమ్ ఏజీయం వెంకట్ ఏవో ఓ స్వామి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. రాకేష్ కుమార్, అకడమిక్ డీన్ శ్రీ పి. ఆంజనేయులు, 10వ తరగతి ఇన్‌చార్జ్ శ్రీ కె. రాజిరెడ్డి, ఐఎన్‌టిఎస్‌ఓ ఇన్‌చార్జ్‌లు కుమారి కావ్య, కుమారి మౌనిక పాల్గొన్నారు. పిఈటి శ్రీ బి. అనిల్ కుమార్ కూడా పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

**చింతపల్లి, మార్చి 24 ( నినాదం)** పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. మండలంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కౌన్సిల్ సమావేశం వేముల బుచ్చయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు ఏకతాటిపై లేకపోవడంతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల ఓటమి ఎదురైందన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో మద్దతు పట్ల ఖచ్చితమైన నిర్ణయం తీసుకొని పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజాలరావు లు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం నమోదును మార్చి 31 నాటికి పూర్తి చేయాలని, ఏప్రిల్ 1వ తేదీ నుంచి 10వ తేది వరకు సీపీఐ పార్టీ యొక్క నిధిని సేకరించాలని అన్నారు, పార్టీ నిధిని సేకరించడంలో కార్యకర్తలందరూ ముందుండి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు కోడిదాల వెంకటయ్య, పల్లపు లక్ష్మయ్య, షేక్ శంశోద్దీన్, మండల




కౌన్సిల్ సభ్యులు ఇస్లావత్ పాప, ముద్దం దశరథ, చేపూరి వెంకటేష్, ఘనిపల్లి జితేంద్ర, ఘనిపల్లి రాములు, యాచారం శ్రీశైలం, కానూరు వీరయ్య, ముదిగొండ లక్ష్మయ్య, గుండ్లపల్లి ఇద్ది రాములు, వింజమూరి నరసింహ, కలకొండ వెంకటయ్య, ముస్కు వెంకటయ్య, బాదం మల్లేష్, క్రిష్టాఫర్,రామకృష్ణ, మెరుగు సత్తయ్య, పోలోజు బ్రహ్మచారి, శెట్టిపల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు మర్రి మల్లారెడ్డి మానవత్వానికి నిదర్శనం

### సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న నాయకత్వం

**అశ్వాపురం, మార్చి 24 (నినాదం):** మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందిన సంగు కిరణ్ కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి పరామర్శించారు. కిరణ్ మృతి కుటుంబానికి తీరని లోటు కావడంతో, వారి బాధను పంచుకుంటూ మల్లారెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా కిరణ్ దశదిన కర్మల నిర్వహణ కోసం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా నిలవడం ద్వారా ఆయన తన సేవా భావాన్ని మరోసారి నిరూపించారు. పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి వెళ్లి కుటుంబానికి ధైర్యం చెప్పడం గ్రామ ప్రజల హృదయాలను కదిలించింది ఆపదలో ఆదుకునే వాడే నిజమైన మనిషి అన్న మాటను ఆచరణలో చూపిస్తూ, మర్రి మల్లారెడ్డి ప్రతి సందర్భంలో ముందుంటారని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. అవసరం వచ్చినప్పుడు వెనుకడుగు వేయకుండా, బాధలో ఉన్నవారికి అండగా నిలవడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. మొండికుంట మాజీ సర్పంచ్‌గా పనిచేసిన ఆయన, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని ఎప్పటికప్పుడు నిలబెట్టుకుంటూ, సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్నారు. ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడిలా నిలబడే నాయకుడే నిజమైన నాయకుడు అన్న భావనను ఆయన తన చర్యల ద్వారా నిరూపిస్తున్నారు.గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు మర్రి మల్లారెడ్డి సేవలను కొనియాడుతూ, ఇలాంటి నాయకులు సమాజానికి అవసరమని అభిప్రాయపడుతున్నారు. ఆయన చేసిన ఈ సహాయం కేవలం ఆర్థిక పరమైనదే కాదు, ఆ కుటుంబానికి మానసిక ధైర్యాన్ని ఇచ్చిన గొప్ప మద్దతుగా నిలిచింది.

# స్కౌట్ క్రమశిక్షణతో బంగారు భవిష్యత్తు








### సీఐ భూపాల్ శ్రీధర్ మోడల్ స్కూల్లో స్కౌట్ గైడ్ యూనిట్ ప్రారంభం

**చేవెళ్ల మార్చి 24 (నినాదం):-** స్కౌట్ శిక్షణతో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు బంగారు భవిష్యత్తుకు పునాది అని సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ చేవెళ్లలో స్కౌట్స్, గైడ్స్ యూనిట్ ని మంగళవారం సిఐ భూపాల్ శ్రీధర్, ఎస్సై శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్కౌట్స్ గైడ్స్ కార్యక్రమాలతో విద్యార్థులలో ఉన్నత నైతిక విలువలను, క్రమశిక్షణను పెంపొందించి, వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్ది, జాతీయ ఐక్యతను పెంపొందించడంలో సహాయపడతాయని "నేటి తరం చాలా మంది యువకులు ఆత్మవిశ్వాసం లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుని స్కౌట్ గైడ్ లో చేరడం వారిలో ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని పెంపొందిస్తుంది," అని ఆయన అన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, చదువులో రాణించడంతో పాటు సహ పాఠ్య కార్యకలాపాలలో పాల్గొనాలని, తల్లిదండ్రుల మాట వినాలని ఆయన సూచించారు. స్కౌట్ మాస్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. విద్యార్థులకు బాల్యం నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఎంతగానో కృషి చేస్తోంది. విపత్తులు సంభవించినప్పుడు విద్యార్థులు ఏ విధంగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలి, మ్యాప్ ద్వారా దారులు గుర్తించడం, డేరాలు వేసుకోవడంపై శిక్షణ ఇస్తారు అని పాఠశాల స్థాయిలో ఆరవ తరగతి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థుల కు ప్రవేశ, ప్రథమ, ద్వితీయ సోపాన పరీక్షలు ఉంటాయి. తృతీయ సోపాన పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందిస్తారు. ఆ తర్వాత వారిలో మెరికలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో రాజ్య పురస్కార్ శిక్షణకు పంపిస్తారు. ఇందులోనూ ఉత్తీర్ణత సాధించిన వారికి రాష్ట్రపతి చేతులమీదుగా రాష్ట్రపతి పురస్కార్ అందిస్తారని స్కౌట్ మాస్టర్ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వినోద్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## వాకా రంగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన తుంబూరి దయాకర్ రెడ్డి..!

**పాలేరు మార్చి 24 (నినాదం)** నేలకొండపల్లి మండల కేంద్రం లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన వాకా రంగయ్య గారి కుటుంబ సభ్యులను రెవెన్యూ,గృహనిర్మాణం,సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరి దయాకర్ రెడ్డి పరామర్శించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం



కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు,జెర్రిపోతుల అంజని,బచ్చలకూరి నాగరాజు,రోహినాద్, వెంకటేశ్వర్లు , కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 25 మార్చి 2026


## వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి ఆవుల ఆంజనేయులు**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం) :** వ్యవసాయంలో రైతులు యాజమాన్యపద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆవుల ఆంజనేయులు కోరారు. మంగళవారం ఏదుల మండలం చెన్నారం గ్రామంలోని రైతు వేదికలో రైతులకు రైతునేస్తం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి ఆవుల ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంటలకు యూరియా వాడేందుకు యూరియా యాప్ వాడే విధానం తెలుసుకోవాలని, అప్పుడే యూరియా బుక్ చేసుకునేందుకు ఇబ్బందులు ఉండవని చెప్పారు. పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలని, ఎప్పటికప్పుడు పశువైద్యాధికారులను సంప్రదించాలని కోరారు. యాసంగిలో వరి పంటల్లో పురుగు మందులు వాడే విధానం, వచ్చే వ్యాధుల గురించి ఆయన రైతులకు వివరించారు. వ్యవసాయ సాగు, పద్ధతులపై వ్యవసాయ అధికారులతో సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. మామిడి తోటల సాగు పాటించవలసిన ఉత్తమ పద్ధతుల గురించి శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రమేష్, ఏఈఓ ఎంఏ.ఫిరోజ్, శ్రీవిద్య, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు

## జమలాపురంలో సిమెంట్ కాంక్రీట్ రోడ్డుకు శంకుస్థాపన



**మధిర, మార్చి 24 (నినాదం):**
ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరి అయిన ఐదు లక్షల రూపాయల సీసీ రోడ్డుకు ఆ గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మల తో కలిసి బుధవారం నాడు శంకుస్థాపన చేసిన మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, చావా రామకృష్ణ, శీలం శ్రీనివాస్ రెడ్డి, అనుమోలు కృష్ణారావు, శీలం వెంకట్రామిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ సిహెచ్ పార్వతి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తల్లపురెడ్డి వెంకటరామిరెడ్డి, టీ నాగిరెడ్డి, రాజీవ్ గాంధీ, జాన్ బాషా, బాబురావు, పిచ్చిరెడ్డి, గ్రామ పెద్దలు మాజీ జెడ్పిటిసి అంకశాల శ్రీనివాసరావు, బాణావతి శ్రీనివాసరావు, అంకిరెడ్డి, నన్ను రామారావు, భూక్య కుమారస్వామి, మరియు గ్రామ పెద్దలు పార్టీ పెద్దలు అందరూ కూడా పాల్గొనడం జరిగింది.

## సిద్ధి వినాయక స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



**మధిర, మార్చి 24 (నినాదం):**
దేవాదాయ శాఖ ఖమ్మం జిల్లా మధిర మండలం , మధిర మున్సిపాలిటీలో గల శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు ఆర్ సమత పరిశీలకులు ఖమ్మం విభాగం వారి పర్యవేక్షణలో ది 24-3-2026 బుధవారం రోజున హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. మూడు నెలలకు గాను 71,133-00 రూపాయలు హుండీ నుండి లభించినవి. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి సిహెచ్ రామకోటేశ్వరరావు మరియు ఆలయ అర్చకులు హరి రవి శాస్త్రి మరియు భక్తులు పాల్గొన్నారు.

## జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**




**వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం)** క్షయ వ్యాధికి మందులు ఉన్నాయని, ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకుంటే క్షయవ్యాధి పూర్తిగా నయమైపోతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక టి.బి. నివారణ కేంద్రంలో కలెక్టర్ వందరోజుల క్యాంపెయిన్ వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ వంద రోజులకార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామ గ్రామాలకు తిరుగుతూ టి.బి.లక్షణాలుఉన్న వ్యక్తులకు ఉచితంగా మొబైల్ ఎక్సరే, తేమడ పరీక్షలు నిర్వహించి టి.బి.ఉన్న రోగులకు ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. క్షయ వ్యాధిరోగులను గుర్తించే కార్యక్రమం ఇప్పటికే జిల్లాలో నిర్వహించి క్షయవ్యాధిగ్రస్తులకు ఆరు నెలలపాటు ఉచితంగా మందులు, పౌష్టికాహారం, వెయ్యిరూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం చేపట్టడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగ కలెక్టర్ చేతుల మీదుగా క్షయవ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం కిట్లనుపంపిణీ చేశారు. గోధుమ పిండి, మంచి నూనె, బెల్లం, వేరుశనగ, పప్పు దినుసులువంటి ఆహార పదార్థాలు ఉన్నాయి. టి.బి. అనేది ఒక అంటూ వ్యాధి అని, దీనినిఆదిలోనే గుర్తించి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇచ్చే మందులను 6 నెలలపాటుక్రమం తప్పకుండా వాడితే జీవితంలో మరెప్పుడూ టీబి రాకుండా నయంఅయిపోతుందన్నారు. ఒక నెల, రెండు నెలలు వాడి ఇక నయం అయిపోతుందని, మందులువేసుకోవడం మానేస్తే కొద్ది రోజులకే తిరిగి వ్యాధి వస్తుందని చెప్పారు. అందుకే వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండి ఆరు నెలలు మందులు వాడిపౌష్టికాహారం తీసుకోవడం వల్ల క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చునితెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, స్థానికతహసిల్దార్ రమేష్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బండికో రేటు.. ఇవ్వకుంటే తప్పదు చేటు

**-కాంట్రాక్టర్‌కు వైరా ఎంవీఐ బెదిరింపులు**

**-నెలకు రూ.24,800 ఇవ్వాలని డిమాండ్**

**-ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు..**

**-లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎంవీఐ**

**-ఆర్టీఐ శాఖలో మరోమారు అవినీతి బండారం బట్టబయలు**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 24(నినాదం):** "బండికో రేటు... ఇవ్వకుంటే తప్పదు చేటు" అన్నట్లుగా వాహన దారులను బెదిరిస్తూ లంచాలు వసూలు చేస్తున్న వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ.వరప్రసాద్ అవినీతి నిరోధక శాఖ వలలో చిక్కాడు.



మంగళవారం ఓ కాం ట్రాక్టర్ నుంచి వైరా ఆర్టీవో కార్యాల యంలో లంచం తీసుకుం టుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కలకలం రేపింది. అతనితో పాటు ప్రైవేట్ అసిస్టెంట్ శేఖర్‌ను కూడా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించి ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పెనుబల్లి ప్రాంతా నికి చెందిన ఓ కాంట్రాక్టర్ ఇటుకల రవాణా కోసం నాలుగు ట్రాక్టర్లు, ఐదు టిప్పర్లు నడుపుతున్నాడు. ఈ వాహనాలు తన పరిధిలో ఇబ్బంది లేకుండా నడవాలంటే నెలకు రూ.24,800 లంచం ఇవ్వాలని ఎంవీఐ వరప్రసాద్ డిమాండ్ చేసినట్లు తెలిసింది. ఒక్క టిప్పర్‌కు రూ.3,200, ఒక్క ట్రాక్టర్‌కు రూ.2,200 చొప్పున వసూలు చేస్తూ అక్రమంగా డబ్బులు దం డుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో బాధిత కాంట్రాక్టర్ ఏసీబీను ఆశ్రయించగా, అధికారులు పక్కా ప్రణాళికతో మంగళవారం వైరా ఆర్టీవో కార్యాలయంలోనే లంచం తీసుకుంటున్న సమయంలో వరప్రసాద్‌ను పట్టుకున్నారు. ఈ ఆపరేషన్‌ను ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ ఘటనతో వైరా ఆర్టీవో కార్యాలయంలో అవినీతి వ్యవహారాలు వెలుగులోకి రావడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా డీఎస్పీ రమేష్ మాట్లాడుతూ.. ప్రజలను దోచుకుంటున్న అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఏసీబీ హెచ్చరించింది. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే 1064 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని



సూచించింది. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని బాధ్యత గల పౌరులుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవినీతిపై పోరాటంలో ప్రజల సహకారం కీలకమని తెలిపారు.

**పట్టుబడుతున్నా పద్ధతి మారట్లే..**

అటు ప్రభుత్వాలు ఎన్ని కఠిన నిబంధనలు పెడుతున్నా.. ఇటు ఏసీబీ వరుస దాడులతో లంచగొండి అధికారుల భరతం పడుతున్నా, ఆర్టీఐ శాఖ అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖల్లోకెల్లా అత్యంత అవినీతి మరకలు ఈ శాఖకే ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఎన్ని దాడులు చేసినా అధికారుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారే తప్ప ఎలాంటి భయం లేకుండా పోతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రతి పనికో రేటు.. వసూళ్లకు ఓ ప్రయివేటు సైన్యం.. అధికారికో ప్రయివేటు వ్యక్తి, ప్రతి ఆర్టీవో కార్యాలయాల వద్ద వందల్లో ఏజెంట్లు ఇలా అంచెలంచెలుగా అవినీతికి తెర తీసి అక్రమాలకు పాల్పడుతున్నారన్న అపవాదు సైతం ఉంది. గతంలో అవినీతి ఆగడాలు శృతిమించడంతో కేంద్రం చెక్‌పోస్టులను సైతం ఎత్తేసింది. అనంతరం నూతన రిజిస్ట్రేషన్లు సైతం షోరూం లకే అప్పగించింది. ఇలా శాఖలో మార్పులు చేస్తూ అధికారుల పని తగ్గిస్తున్నా, అవినీతిలో మాత్రం మార్పులు రావడం లేదు.

## ఎస్సీ యాక్షన్ ప్లాన్ దరఖాస్తులు నేడు ఎస్సీ కార్పొరేషన్‌లో ఇవ్వాలి

**గద్వాల బ్యూరో మార్చి 24 (నినాదం):**
ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద దరఖాస్తు చేసుకున్న పత్రాలను ఈ నెల 25 వరకు ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నుషిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు "ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26" అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారుల ఆర్థిక పురోగతిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ పథకం కింద ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తు పత్రాలతో పాటు అవసరమైన అన్ని ఆధార పత్రాల జిరాక్స్ కాపీలను సమర్పించాల్సిందిగా ఆమె సూచించారు. దరఖాస్తులను జోగులాంబ గద్వాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయం (డి ఓ సి ),మొదటి అంతస్తు, రూమ్ నెం. యఫ్ -9 లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఈనెల 25 వరకు సాయంత్రం 5.30 గంటల లోగా సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. గడువు అనంతరం సమర్పించబడిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోబడవని స్పష్టం చేశారు.
అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువు లోపే తమ దరఖాస్తులను పూర్తి పత్రాలతో సమర్పించాలని సూచించారు.

## ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

**-డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే.ఉమా**

వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం) ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, బయటి ఆహారం తినడం తగ్గించి శుభ్రమైన పోషకాహారాన్ని మాత్రమే తీసుకోవాలని కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే.ఉమా సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో ఎడ్యుకేషన్) ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ క్షయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే.ఉమా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రమబద్ధమైన ఆహారపు నియమాలు పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని చెప్పారు. క్షయ వ్యాధికి దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ వ్యాధి ఊపిరితిత్తులతో పాటు శరీరంలోని ఇతర భాగాలపై కూడా ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. వ్యక్తిగత పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, దగ్గు లేదా తుమ్ము సమయంలో నోరు,




ముక్కు కప్పుకోవాలని, క్షయ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి కాబట్టి సరైన చికిత్సను మధ్యలో ఆపకుండా పూర్తిచేయాలని చెప్పారు. సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యమని, సమాజంలో అవగాహన పెంచడం ద్వారా ఈ వ్యాధిని నియంత్రించవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ధాంసింగ్, డాక్టర్ రామకృష్ణ మూర్తి, డాక్టర్ రాఘవేంద్ర, లెక్చరర్స్ వెంకట స్వామి, మల్లికార్జున్, డాక్టర్ నాగలక్ష్మి, మల్లయ్య, మద్దిలేటి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## భూగర్భ జలాలను పెంచుకునేందుకు కృషి చేయాలి


వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం) భూగర్భ జలాలను పెంచుకునేందుకు మన వంతు కృషి చేయాలని భూగర్భ జల శాఖ అధికారిని దివ్య జ్యోతి అన్నారు. అడవుల్ని పెంచడం, నదుల అనుసంధానం ద్వారా ఆనకట్టల నిర్మాణం, చెరువులు కాపాడుకోవడం, కాలుష్యాన్ని తగ్గించడం లాంటి చర్యలు భూగర్భజలాల పతనాన్ని కొంతమేర ఆపుతాయని చెప్పారు. అంతర్జాతీయ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మోడల్ స్కూల్ నుండి రైతు వేదిక వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు కలిసి నినాదాలు, ప్లకార్డ్స్ పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భూగర్భ జల శాఖ అధికారిని దివ్య జ్యోతి మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యత, దానిసంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా మార్చి 22న ప్రపంచ జలదినోత్సవంగా నిర్వహిస్తారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా నీటికిసంబంధించిన సమస్యలను గుర్తించడంతో పాటు నీరు, పారిశుద్ధ్య సంక్షోభాన్ని వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ సమస్త ప్రాణం కోటికి నీరు ప్రాణాధారమని, ప్రకృతిలో లభించే అతి ముఖ్యమైన సహజ వనరులలో ఇది ఒకటని చెప్పారు. మానవ ఆరోగ్యం, వ్యవసాయం,పరిశ్రమలు, పర్యావరణ వ్యవస్థల సమతౌల్యానికి ఇది అత్యంత ఆవశ్యకమని, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న నీటి కొరత, కాలుష్యం, దుర్వినియోగం లాంటివి భూమి స్థిరత్వానికి తీవ్రముప్పును కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. వెల్దండ గ్రామ సర్పంచ్ ఎం.యాదమ్మ మాట్లాడుతూ మనభూమి మీద మూడు వంతులు నీరు ఉన్న అందులో 97% సముద్రపు ఉప్పు నీరేనని, మిగతా మూడు శాతం మాత్రమే మంచినీరని




అన్నారు. నీటి పారుదల శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో ఇంకుడు గుంతలు, చిన్నపాటి చెరువులు నిర్మించుకోవాలని, వాలుకు అడ్డంగా కాంటూర్ కందకాలు తవ్వి నీటిని భూమిలోకి ఇంకేటట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన చేయించి భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత కాబట్టి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. భూగర్భ జలాల గురించి విద్యార్థులు డ్రాయింగ్, ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు,మెమొంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను, అతిథులను రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్, జిల్లా అధికారులు, గ్రామపంచాయతీ సెక్రెటరి, వార్డు సభ్యులు, ఆర్డీఎస్ సిబ్బంది శ్రీలక్ష్మి, అరుణ, ఎడ్విన్, తోట కన్నన్ కుమార్, బి.రమేష్, అనకొండ రాజశేఖర్, ముబిన్, స్కూల్‌విద్యార్థులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## నాణ్యమైన సమాచారం అందించేలా కృషి చేయాలి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం)** జన గణన (సెన్సస్) విధుల్లో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరూ ఖచ్చితత్వంతో, బాధ్యతతో తమ విధుల్ని నిర్వహించి ప్రభుత్వానికి నాణ్యమైన సమాచారం అందించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జనగణన ప్రక్రియలో పాల్గొనే టెక్నికల్ అసిస్టెంట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు, అభివృద్ధికి జనగణన ప్రక్రి య అత్యంత కీలకమని తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు ఈ శిక్షణ ను సీరియస్ గా తీసుకుని అన్ని అంశాలను నేర్చుకోవాలని సూచించారు. ప్రతి టెక్నికల్ అసిస్టెంట్ హౌస్ లిస్టింగ్, కుటుంబాల గుర్తింపు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. గృహ లిస్టింగ్ ప్రక్రియ మే11నుండి ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున అందరూ ముందుగానే సిద్ధంగా ఉండాలని సూచించారు. జనగణన ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలో



జరుగుతుందని, అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంపై పట్టుదలతో అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. జనగణన పనులను ఖచ్చితత్వంతో, బాధ్యతతో నిర్వహించి ప్రభుత్వానికి నాణ్యమైన సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ హరికృష్ణ, ఉపాధి కల్పనాధికారిని ప్రియాంక, ఇతర అధికారులు ఉన్నారు.

## నేటితో ముగియనున్న రైతు భరోసా దరఖాస్తుల గడువు



**గద్వాల ప్రతినిధి మార్చి 24( నినాదం):**
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా యాసంగి-2025 సంవత్సరానికి సంబంధించినటువంటి గడువు తేదీ నేటి తో అనగా 25-03-2026 తో ముగియనున్నది. కాబట్టి రైతు సోదరులు తప్పకుండా ఈ యొక్క అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ లోకరాజు పేర్కొన్నారు.

**రైతు భరోసా కీ కావలసిన పత్రాలు...**

పట్టాదారు పొలం పాస్ పుస్తకం, బ్యాంకు పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డు వ్యవసాయ కార్యాలయానికి తీసుకు రావాల్సిం దిగా ఆయన తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి


**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం) :**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా వైద్య అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 'మిషన్ మధుమేహ దృష్టి' కార్యక్రమం పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. అధికారులు ఇప్పటివరకు 12,000 మందికి పైగా ప్రజలకు స్క్రీనింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేసి ఏప్రిల్ నెలాఖరులోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే '99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాల ద్వారా కంటి, దంత సమస్యలు ఉన్న పిల్లలకు తగిన చికిత్స అందించాలని సూచించారు. జిల్లాలో ప్రతి గర్భిణి మహిళను తప్పనిసరిగా నమోదు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల మెరుగుదలకు అవసరమైన సదుపాయాల కోసం సహకారం అందిస్తామని, వైద్యులు మరింత కృషి చేసి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో సాయినాథ్ రెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పనులను సమర్థవంతంగా నిర్వహించాలి

**- డిఆర్‌డిఓ, వై.శేఖర్ రెడ్డి**




**మిర్యాలగూడ మార్చి 24(నినాదం) :**
మిర్యాలగూడ మండల పరిషత్ మీటింగ్ హాలులో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి మహాత్మ గాంధీ గ్రామిణ ఉపాధి హామీ పథకం క్రింద సుమారు రూ. 11కోట్ల రూపాయల వ్యయంతో 395 పనులపై సామాజిక తనిఖీ జిల్లా గ్రామిణ అభివృద్ధి అధికారి(డిఆర్డిఓ) వై. శేఖర్ రెడ్డి సమక్షంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో పనులు జరిగిన తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పనులు సమర్థవంతంగా చేయాలని కోరారు. జరిగిన పనులపై ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, ఎపిఓ సూరానాయక్ నీవేదించారు. కార్యక్రమంలో ఇసి ఎం.కళావతి, రేణుక, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, సోషల్ ఆడిట్ బృందం పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
25 మార్చి
2026

# ఇంటి పన్ను భారాలు తగ్గించకపోతే ఆందోళన తీవ్రతరం

**జూవీ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ ఆఫీస్ ముందు భారీ ధర్నా**



ఖమ్మం, మార్చి 24(నినాదం ): ఖమ్మం నగర ప్రజలపై వేస్తున్న ఇంటి పన్ను ఆర్థిక భారాలను వెంటనే తగ్గించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు మంగళవారం భారీ ధర్నా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ అనంత్ ప్రయివేటు లిమిటెడ్ అనే సంస్థకు ఆస్తి పన్నులు వేసే అధికారం కట్టబెట్టడం వెనుక మతలబు ఏమిటో ఖమ్మం నగర ప్రజలకు కమిషనర్, మేయర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో వేస్తున్న ఆస్తి పన్నులపై అనేక అవకతవకలు జరిగే అవకాశం ఉంది అని వెంటనే గత పాలసీ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఇంటి పన్నులపై పాత +హా ఉత్తర్వులను పక్కన బెట్టి మరీ క్రమబద్ధీకరణ పేరుతో ఎడాపెడా నగర ప్రజలపై ఇంటి పన్నులు వేసి వసూలు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రస్తుతం వస్తున్న ఇంటి టాక్స్ బిల్లులు చూసి సామాన్య, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. పన్నులు వేసే విధానాన్ని పలు సర్కిల్ గా విభజన చేసి మరీ టాక్స్ లు వేయడం అనాలోచిత నిర్ణయం అని దుయ్యబట్టారు. పన్నులపై వడ్డీ పేరుతో మరింతగా అపరాధ రుసుం వేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు పైగా ఈ సంవత్సరం ఏప్రిల్ ఫస్ట్ నుంచి మరింత ఇంటి పన్నులు పెరుగుతాయి అని మీడియా వస్తున్న వార్తలపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు ఆమోదం తెలిపి క్రమక్రమంగా ప్రజలపై వివిధ రూపాల్లో ఆర్థిక భారాలు వేసే పనిలో పడింది అని ఆరోపించారు. చెత్త పన్ను, నీళ్ళు పన్ను, ఇంటి పన్ను ఇలా భారాలు వేయడం ప్రయివేటీకరణ లో భాగమే అని విమర్శించారు. తక్షణమే ఖమ్మం కార్పొరేషన్ అధికారులు, కమీషన్, మేయర్, మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని నగర ప్రజలకు ఇంటి పన్నుల భారాలు నుంచి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించకపోతే నగర ప్రజలను సమీకరించి ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ కె శ్రీనివాసురావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ ధర్నా వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. వారు మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్య పరిష్కారం కోసం తమ ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, టి విష్ణు, జబ్బర్, భుక్యా శ్రీనువాసురావు, మీరా సాహిబ్, ఎస్ నవీన్ రెడ్డి, పి రమ్య , నాగులు మీరా , బోడపట్ల సుదర్శన్, ఉపేంద్ర, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, కార్పొరేటర్లు యర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను పట్టి పీడిస్తున్న సమస్యలను త్వరగా పరిష్కరించాలి

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్**



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 24 (నినాదం) :** ప్రజలను పట్టి పీడిస్తున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజల కోసం సీపీఎం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిజామాబాద్ నగరంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి గాంధీచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వి బి రాంజీ అనే పేరుతో మార్చడం కోసం కుట్రలు చేస్తుందని, ప్రజలకు ఉపయోగపడే చట్టాన్ని రద్దు చేసి, 4 లేబర్ కోడ్స్ మార్చి ప్రజలకు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా రేపు వారి హక్కుల కోసం వాళ్లు పోరాటాలు చేయకుండా ప్రజలను అణిచివేతకు గురిచేస్తుందన్నారు. గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రజలకు ఇంటి పట్టాలు ఇచ్చి, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేయాలని, ఎస్సీ, ఎస్టీ వాళ్లకు 6 లక్షల రూపాయలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు 2500 రూపాయలు పెన్షన్ అమలు చేయాలని, అలాగే గ్యాస్ కొరత వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొరత లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, పింఛన్లు, రేషన్ కార్డులు, నిత్యవసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ద వెంకట రాములు, జిల్లా కమిటీ సభ్యులు బెజ్గం సుజాత, సురేష్, విగ్నేష్, కొండ గంగాధర్, శ్రీనివాస్, నగర కమిటీ సభ్యులు నలవాల నరసయ్య, పార్టీ సభ్యులు దీపిక, అంజయ్య, శ్రీ దేవి, రజియా, సునీత, లలిత, జ్యోతి, అనిత, లక్ష్మి, సుందర్ బాయ్, రేష్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బస్సుల నిర్వహణను ఆర్టీసీలకే అప్పగించాలి

**ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలి**

**ధర్నాలో సీఐటీయూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణు డిమాండ్**



ఖమ్మం, మార్చి 24(నినాదం ): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యుత్ బస్సుల విధానంతో తెలంగాణ ఆర్టీసీ సంస్థ రక్షణ,కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందని,కార్పొరేట్ సంస్థలు ఆర్టీసీలో విద్యుత్ బస్సుల నిర్వహణ ను చేయడం సహేతుకం కాదని వెంటనే విద్యుత్ బస్సుల నిర్వహణ ను ఆర్టీసీ కి అప్పగించాలని సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం సిఐటియు రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు ఆర్టీసీ ఖమ్మం బస్ డిపో వద్ద ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో తుమ్మ విష్ణు ప్రసంగిస్తూ,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటారు వాహనాల చట్టం-2019 మరియు విద్యుత్ బస్సుల విధానంతో ఆర్టీసీల రక్షణ కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడిందన్నారు.మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకంతో ఆర్టీసీలో బస్సుల సంఖ్య పెరుగుతుందని తద్వారా సంస్థ విస్తరించి ఉద్యోగ నియామకాలు జరుగుతాయని ఆశించామన్నారు.అందుకు భిన్నంగా కార్పొరేట్ సంస్థలకు విద్యుత్ బస్సుల నిర్వహణ అప్పజెప్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.సమర్థవంతంగా ప్రయాణికులకు ప్రయాణ సేవలు అందిస్తున్న ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు విద్యుత్ బస్సుల నిర్వహణ అప్పగించడమేంటని ఆయన ప్రశ్నించారు.వెంటనే విద్యుత్ బస్సుల విధానంలో అవసరమైన మార్పులు చేసి విద్యుత్ బస్సుల కొనుగోలు,నిర్వహణ,ఆపరేషన్ అన్నీ ఆర్టీసీ సంస్థ నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యుత్ బస్సుల కొనుగోలు నిమిత్తం ప్రభుత్వాలు ఆర్టీసీలకు నిధులు సమకూర్చాలన్నారు.బస్సుల నిర్వహణ ఖర్చు,ఆదాయం కు మధ్య ఉండే వయబులిటీ గ్యాప్ ఫండ్ ను ప్రభుత్వం ఆర్టీసీకి సమకూర్చాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు 2021 మరియు 2025 వేతన సవరణలను వెంటనే అమలు చేయాలని,2017 వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని,ఉద్యోగ భద్రత,భరోసా కల్పించాలని,ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,ఆర్టీసీ లో యూనియన్ల పై ఉన్న ఆంక్షలను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్ ల విధానంలో మార్పుచేయాలని,జిసిసి పద్ధతిని రద్దు చేయాలని,ప్రైవేటు సంస్థలకు ఇస్తున్న అన్ని సబ్సిడీలను ఆర్టీసిలకు ఇవ్వాలని,ఆర్టీసి లే నేరుగా విద్యుత్ బస్ లు సమకూర్చుకొనేందుకు అవకాశం ఇవ్వాలని,అందుకోసం ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించాలని,ఆర్టీసి బస్ ల ఆపరేషన్ ఖర్చుకు,ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని (వయబిలిటీ గ్యాప్ ఫండ్)ను ఆర్టీసికి ఇవ్వాలని,విద్యుత్ బస్ బాడీ ఫ్యాబ్రికేషన్ ఆర్టీసి వర్క్ షాప్ లలో చేయించాలని,అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని,ప్రజల అవసరాల మేరకు ఆర్టీసీ బస్ ల సంఖ్యను పెంచాలని,పిఎమ్ఇ డ్రైవ్ పథకంలో ఇస్తున్న సబ్సిడీని ఆర్టీసి చేసే 'రెట్రో ఫిట్మెంటు' బస్ లకు కూడా వర్తింప చేయాలని,ఆర్టీసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని.ఆర్టీసీ పరిరక్షణ,కార్మిక సమస్యల పరిష్కారం,సంస్థ బలోపేతం కోసం ప్రభుత్వం,యాజమాన్యం సరైన ఆలోచన చేయకపోతే ప్రజలను సమీకరించి మరిన్ని ఆందోళన నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్,ప్రైవేట్ ట్రాన్స్ ఫోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై. విక్రమ్,జిల్లా ఉపేందర్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల సుధాకర్,తోకల బాబు సిఐటియు ఆఫీస్ బేరర్స్ పిన్నింటి రమ్య, పెరుమాళ్లపల్లి మోహన్ రావు,భూక్యా శ్రీనివాసరావు, మరిగంటి తిరుమలాచారి,ఎస్.నవీన్ రెడ్డి,దొంగల తిరుపతిరావు,వజినేపల్లి శ్రీనివాసరావు జిల్లా నాయకులు శ్రీను,మల్లికార్జున్,పుట్టా రవి, నరేష్,అమరావతి,అజిత,బేగం,గాలివెంకటాద్రి,ఇంటూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారంటీలకు
# చట్టబద్ధత తీసుకురావాలి

**ఇందిరమ్మ ఇళ్లకు నిధులు తగ్గించడం దారుణం**

**ఆటో డ్రైవర్లనూ విస్మరించారు**

**అసెంబ్లీలో పలు అంశాలను ప్రస్తావించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా**



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 24 (నినాదం) :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని నిజామాబాద్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళవారం పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. గత సంవత్సరం బడ్జెట్లో 6 గ్యారంటీలకు రూ.56,083 కోట్లు కేటాయిస్తే.. ఈసారి మాత్రం 50,713 కోట్ల కే పరిమితం చేసిందన్నారు. సుమారు 5,370 కోట్లు కోత విధించిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకొస్తామని స్వయంగా రాహుల్ గాంధీ ప్రకటించారని చెప్పారు. ప్రస్తుతం కేటాయించిన నిధులు కూడా పూర్తిగా ఖర్చు చేస్తారని నమ్మకం తమకు లేదన్నారు. ఎందుకంటే గత సంవత్సరం 49,315 కోట్లు కేటాయింపులు చేసి 24 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. అలాగే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మల్లో నిర్మిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం బడ్జెట్ లో మాత్రం నిధులను భారీగా కోత విధించిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం గత సంవత్సరం 12,571 కోట్లు కేటాయిస్తే ఈసారి మాత్రం కేవలం 5500 కోట్లు కేటాయించడం దారుణం అన్నారు. సుమారు 7 వేల కోట్లు కోత విధించిందన్నారు. మరో విచిత్రం ఏమిటంటే గత మూడు బడ్జెట్లలో కూడా ఇందిరమ్మ ఇళ్ల కోసం కేటాయించిన నిధుల్లో కేవలం 300 కోట్లు మాత్రమే తెలిపారు. ఉచిత బస్సు పథకం ద్వారా వేలాదిగా నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని స్వయంగా ప్రభుత్వమే ప్రకటించిందని చెప్పారు. కానీ ఈ బడ్జెట్లో ఆటో డ్రైవర్లకు మొండి చేయి చూపించిందన్నారు. ఏడాదికి రూ.12 వేల భృతి, కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి విస్మరించారన్నారు. అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని అన్నారు. అలాగే ఎస్సీ సంక్షేమానికి గత సంవత్సరంలో 40 వేల కోట్లు నిధులు కేటాయించగా ఈసారి 11 వేలకు పరిమితం చేయడం దారుణం అన్నారు. ఏది ఏమైనా ప్రస్తుత బడ్జెట్ నిరాశ కలిగించిందని తక్షణమే సవరణ చేయాలన్నారు.

# టిబి ముక్త్ భారత్ అభియాన్ సెకండ్ ఫేస్ 2.0 ప్రారంభం



**గద్వాల ప్రతినిధి మార్చి 24 (నినాదం) :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం “”సందర్భంగా టీబి ముక్త్ భారత్ అభియాన్ సెకండ్ ఫేస్ 2.ా కార్యక్రమాన్ని మంగళవారం అడిషనల్ కలెక్టర్ నర్సింగ్ రావు గారి చేతుల మీదుగా ఎం. సి. హెచ్. సెంటర్లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జె.సంధ్య కిరణ్ మై, డాక్టర్ జి.రాజు టీబి ప్రోగ్రామ్ ఆఫీసర్ సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన పంతం టీబి అంతం అని ఇది దేశ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్య మౌతుందని అన్నారు. టీబి ముక్త్ భారత్ అభియాన్ 2.0 ముఖ్య ఉద్దేశం జోగులాంబ గద్వాల జిల్లాలో టీబీ హై రిస్క్ గ్రామాలు 50 గుర్తించడం జరిగినది. హై రిస్క్ విలేజ్లో (గ్రామాల్లో) 14 సంవత్సరాలు పైబడి ఉన్న వారిని, బిపి మరియు షుగర్ పేషంట్లు. పొగాకు మరియు మద్యపానం సేవించే వారిని గుర్తించి టీబి పేషెంట్ కాంటాక్ట్స్ టీబీ లక్షణాలు ఉన్నవారు. దీర్ఘకాలిక వ్యాధులు కలిగి ఉన్నవారు మరియు వ్యాధి నిరోధక శక్తి లోపించినవారు. హెచ్.ఐ.వి పేషెంట్లు.ఇతర హైరిస్క్ గ్రూప్స్ వాళ్ళు. గుర్తించి వారందరికీ, ఛాతి ఎక్రే మరియు గల్ల పరిక్ష చేయించి పాజిటివ్ వాళ్లను గుర్తించి టిబి ట్రీట్మెంట్ ఇవ్వడం తో పాటు నిక్షయి పోషణ్ యోజన స్కీం లో భాగంగా ప్రతి నెల 1000 రూపాయలు వారి బ్యాంక్ అకౌంట్ లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభినేష్, డాక్టర్ శరత్ , డాక్టర్ హర్ష, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది కే.మధుసూదన్ రెడ్డి,వరలక్ష్మి,శ్యాంసుందర్, శివన్న ,అర్బన్ సూపర్వైజర్లు, టిబి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాదిక్, గురు బసయ్య, విజయి, కిరన్, అనిల్, వెంకటేష్, ఏ.ఎన్.ఎంలు మరియు ఆశలు పాల్గొనడం జరిగినది.

# డ్రగ్స్‌పై యుద్ధానికి ప్రజల సహకారం కీలకం

**మత్తు పదార్థాల రహిత సమాజం కోసం కలిసికట్టుగా ముందుకు రావాలి**

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ఖమ్మం ప్రతినిధి మార్చి 24: (నినాదం ) :** డ్రగ్స్ నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలోని సెయింట్ మేరిస్ స్కూల్లో నిర్వహించిన “పిల్లల భద్రత డ్రగ్స్‌కు అడ్డుకట్ట” కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ఈగిల్ టీమ్ ఎస్పీ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ, డ్రగ్స్ వాడకం ఒక వ్యక్తి జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ప్రజల సహకారం కీలకమని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే స్పందించి అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. విద్యాసంస్థ ల్లో డ్రగ్స్ నివారణ క్లబ్బులను బలోపేతం చేయాలని, పిల్లల ద్వారా డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని తెలిపా రు. ప్రతి పేరెంట్-టీచర్ సమావేశం లో డ్రగ్స్ అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలకు తరచుగా గైర్హాజరయ్యే విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రవర్తనలో మార్పులు గమనిస్తే వెంటనే స్పందించాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడినట్లయితే చికిత్స అందించి, అలవాటు నుంచి బయటపడేలా చర్యలు తీసుకోవా లని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు క్రీడలను ప్రోత్సహిస్తున్నామని, పబ్లిక్ స్కూల్స్ మరియు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో కూడా క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాలు, పంచాయతీ సిబ్బంది అందరూ డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఎవరైనా డ్రగ్స్ బారిన పడ్డారని అనుమానం ఉంటే 1908 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, ఆ సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ సమస్యను సామాజిక సమస్యగా భావించి విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ఆరోగ్య శాఖ, సమాజం కలిసి పనిచేస్తేనే దీన్ని అరికట్టగలమ న్నారు. డ్రగ్స్‌కు బానిసలైన వారికి డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స, కౌన్సెలింగ్ అందిస్తున్నామని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ ఈ అంశంపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులు ఇచ్చే చాక్లెట్లు తీసుకోవద్దని హెచ్చరించారు. ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, డ్రగ్స్ వాడకం దేశంలో పెద్ద సమస్యగా మారింద ని, యువత భవిష్యత్తును కాపాడాల్సిన అవసరం ఉంద న్నారు. కార్యక్రమంలో డ్రగ్స్ నియంత్రణపై పోస్టర్లు ఆవిష్కరిం చి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంపై ప్రతిజ్ఞ చేశారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహేరా, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై అనిశ్చితి.. రైతుల్లో నిరాశ!


**బడ్జెట్లో రుణమాఫీకి నిధులు కేటాయించని ప్రభుత్వం**

**వివిధ కారణాలతో 14వేల మందికిపైగా నిలిచిన మాఫీ**

**రూ.2లక్షలకుపైగా రుణాలున్న రైతులకూ వర్తించని పథకం**

**మరో ఏడాదిపాటు తప్పని ఎదురుచూపులు**

**కోదాడ,మార్చి 24(నినాదం):** రైతు రుణమాఫీ పథకం ఇప్పట్లో అమలయ్యేలా కనిపించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతుల రుణాలను మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి వచ్చాక 2024 జూలైలో మొదలు పెట్టి నాలుగు విడతల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. అయితే పథకం అమలులోకి వచ్చినా వివిధ కారణాలతో రూ. 2లక్షలలోపు రుణమున్న 14,599 మంది రైతులకు మాఫీ కాకపో గా.. ఆపై రుణం ఉన్న రైతులకూ రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ వర్తింపజేయలేదు. మరో విడతలో జిల్లాలో మిగిలిన రైతులందరికీ రుణాలు మాఫీ అవుతాయని అంతా భావించినా.. ఈ విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేస్తూ వస్తోంది. ఈ బడ్జెట్లో నిధులు కేటాయించి రుణమాఫీ చేస్తుందేమోనన్న ఆశతో



చాలామంది రైతులు ఎదురు చూశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ఊసే ఎత్తకపోవడంతో రైతులు నిరాశ చెందారు.

**నాలుగు విడతలు.. 95,350 మంది రైతులు**

జిల్లాలో మొత్తం 1.40 లక్షల మంది రైతులు రుణాలు తీసుకున్నట్లు అధికారులు అంచనా వేశారు. ఇందులో ప్రభుత్వ హామీ మేరకు ఇప్పటి వరకు నాలుగు విడతల్లో 95,350 మంది రైతులకు రుణాలను మాఫీ చేశారు. ఈ మాఫీ చేసిన సొమ్ము దాదాపు రూ. 746.09 కోట్లు. మరో 14,599 మంది రైతులకు వివిధ కారణాలతో మాఫీ కాలేదు. మొత్తం గా రూ. 2లక్షల లోపు రుణాలు ఉన్న రైతుల సంఖ్య 1,09,949 మంది ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. రూ. 2లక్షల లోపు చాలామంది రైతులకు రుణాలు ఉన్నప్పటికీ కుటుంబ ఆధారంగా ప్రభు త్వం లెక్కలు తీయడంతో కుటుంబ సభ్యుల అప్పు రూ. 2లక్షలకు పైబడి పోయింది. వీరంతా దాదాపు 30వేలకు పైగా ఉన్నట్లు తెలుస్తోంది.

**బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడంతో..**

2024 జూలై నుంచి రుణమాఫీ ప్రక్రియ నాలుగు విడతలుగా కొనసాగింది. అటు తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రూ. 2లక్షలకు పైబడి రుణాలు ఉన్నవారంతా వడ్డీ చెల్లిస్తే మాఫీ అవుతుందని పలుమార్లు ప్రకటించారు. కానీ ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయలేదు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముందు కూడా మిగిలి పోయిన రైతులకు రుణమాఫీ విషయంలో ఎక్కడా ప్రభుత్వం ప్రకటన చేయలేదు. అయినా ఎన్నికల్లో చాలాచోట్ల అధికార పార్టీ మద్దతుదారులే గెలుపొం దడంతో ఈ విషయాన్ని ప్రభుత్వం పూర్తిగా పక్కన బెట్టినట్లు తెలుస్తోంది. రానున్న కాలంలో జరగ నున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల సమయంలోనై నా మాఫీ కానీ రైతులకు మేలు జరుగుతుందేమో నని రైతులు భావించినా.. ఈ బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం నిరాశకు గురిచేస్తోంది. బడ్జెట్ సవరణలో మిగిలిపోయిన రుణమాఫీకి నిధులు కేటాయించాలని రైతులు కోరుకుంటున్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
25 మార్చి
2026

# గిరిజన లంబాడీ సమాజ అస్తిత్వాన్ని దెబ్బతీసే చర్యలను వెనక్కి తీసుకోవాలి



మాకుల క్షేత్రంపై తక్షణ సవరణలకు డిమాండ్

మ్యారమ్మ యాడి ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలి.

లైవ్ ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్

**డోర్నకల్ /మరిపెడ మార్చి 24(నినాదం) :** మరిపెడ మున్సిపాలిటీ మాకుల తండాలోని భావసంగ్ మహారాజ్ -- దండి మ్యారామా భవానీ క్షేత్రానికి సంబంధించిన తాజా ఆహ్వాన పత్రికలు, గోడపత్రికలలో లంబాడీ (బంజారా) సమాజపు చారిత్రక,ఆధ్యాత్మిక గుర్తింపును విస్మరించడం, పట్ల లంబాడీ సమాజం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుంది అని జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు.లంబాడీ సమాజ ప్రతినిధులు వెల్లడించిన వివరాల ప్రకారం,ఈ క్షేత్రం లంబాడీలకు అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రంగా ఉండగా, తాజాగా విడుదల చేసిన మాకుల జాతర మరియు మ్యారామా భవానీ ప్రథమ వార్షికోత్సవ ప్రచార పత్రికలలో వారి సంప్రదాయం,చరిత్ర, ఆరాధ్య దైవాల అసలు స్వరూపం సరైన విధంగా ప్రతిబింబించలేదని ఆరోపించారు.మాకుల దేవాలయంలో ఉన్న విగ్రహం వేంకటేశ్వర స్వామి విగ్రహం కాదని, అది భావసంగ్ మహారాజ్ విగ్రహమేనని సమాజ ప్రతినిధులు స్పష్టం చేశారు.భావసంగ్ మహారాజ్ వేంకటేశ్వర స్వామి భక్తుడు అయినప్పటికీ,ఈ ఆలయం భావసంగ్ మహారాజ్ స్మారకంగా నిర్మించబడిన చారిత్రక సత్యాన్ని వక్రీకరించడం తగదని తెలిపారు.అలాగే,భావసంగ్ మహారాజ్ మరణానంతరం మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి మరియు బాబాయి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయం నిర్మించబడిన విషయాన్ని అధికారికంగా గుర్తించాలని డిమాండ్ చేశారు.గతంలో దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు కూడా లంబాడీ సంప్రదాయ వేషధారణలో భక్తితో పూజలు నిర్వహించిన చారిత్రక ఆధారాలను నిర్లక్ష్యం చేయడం అన్యాయమని పేర్కొన్నారు.లంబాడీ సమాజం తమ డిమాండ్లను వెల్లడిస్తూ, తప్పుదారి పట్టించే ఆహ్వాన పత్రికలు, గోడపత్రికలను వెంటనే ఉపసంహరించుకోవాలని,భావసంగ్ మహారాజ్ విగ్రహం గురించిన సరైన వివరాలతో సవరించిన పత్రికలను విడుదల చేయాలని కోరారుతిరుపతి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని కూడా ఆహ్వాన పత్రికలలో ప్రచురించాలని డిమాండ్ చారు.భవిష్యత్తులో లంబాడీ సమాజపు సంప్రదాయాలు, గుర్తింపు తప్పనిసరిగా ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని, దండి మ్యారామా,భవానీ మరియు భావసంగ్ మహారాజ్ రూపంలో ఉన్న మాకుల లంబాడీల ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడేందుకు అధికారిక హామీ ఇవ్వాలని సమాజ ప్రతినిధులు డిమాండ్ చేశారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులపై సంబంధిత శాఖలు సమగ్ర సర్వే నిర్వహించి, వారు మారెమ్మ కోసం వస్తున్నారా లేదా లంబాడీల ఇలవేల్పు దండి మ్యారామా భవానీ దర్శనం కోసం వస్తున్నారా అన్న విషయంపై స్పష్టత తీసుకురావాలని కోరారు.అలాగే భావసంగ్ మహారాజ్ వారసులను గుర్తించి, లంబాడీ గురువులు, బావాలు,భగత్‌లు, సాధువులు,సంతులకు ఆలయ వ్యవహారాలలో గౌరవప్రద స్థానం కల్పించాలని, సంప్రదాయ భోగ్ కార్యక్రమాలను దేవాలయ శాఖ తరఫున అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ అంశాలపై తక్షణ చర్యలు తీసుకోకపోతే,లంబాడీ సమాజం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖలను ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు.లంబాడీ సమాజ అస్తిత్వాన్ని కాపాడటం తమ హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని సమాజ ప్రతినిధులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో గిరిజన లంబాడీ సాధువుల సంఘం జిల్లా నాయకులు రాజు నాయక్, బిచ్య నాయక్, సీతారాం నాయక్,రాజ్య నాయక్ అలాగే లంబాడీల ఐక్య వేదిక ప్రతినిధులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చేవరకు
# పోరాటం ఆగదు: చాడ వెంకటరెడ్డి



**భీమదేవరపల్లి, మార్చి 24 (నినాదం):** గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు భూమి పట్టాలు ఇవ్వడం వరకు తమ పోరాటం ఆగదని సీపీఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "చలో అసెంబ్లీ" మహాధర్నా కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలం నుంచి సుమారు 20 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నాలో సీపీఐ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగించారు. భూ పోరాటంలో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు మంజూరు చేసి, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల వెంట నిలుస్తుందని, కష్టసుఖాల్లో వారికి అండగా ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే సాంబశివరావు పేర్కొన్నారు. అవసరమైతే పార్టీ నాయకత్వం జైలుకి వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, మండలంలోని భూ పోరాటంలో భాగంగా గుడిసెలు వేసుకున్న ప్రతి కుటుంబానికి పట్టాలు ఇచ్చి, ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు సీపీఐ పోరాటం కొనసాగుతుందని అన్నారు. భవిష్యత్తులో మౌలిక వసతులు కల్పించే వరకు ప్రజా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఆదరి రమేష్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మంచాల రమాదేవి, పార్టీ నాయకులు సుంచు కుమారస్వామి, కవంపల్లి కిషన్, సంఖ్యల నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమరచింత అన్నాయి కుంటను మళ్లీ కబ్జా చేశారు

**అమరచింత, మార్చి 24, (నినాదం):** అమరచింత మునిసిపాలిటీ పరిధిలోని అన్నాయికుంటను కొందరు మళ్లీ కబ్జా చేసినట్లు వర్క్ ఇన్స్పెక్టర్ దామోదర్ మంగళవారం తెలిపారు. గతంలో డిఎస్పి తో పాటు ఇరిగేషన్ అధికారులు అన్నాయికుంట కబ్జా గురికాకుండా గట్టి చర్యలు తీసుకున్నారు. మూసేసిన తూమును పునరుద్ధరించి అన్నాయి కుంట రైతులకు సాగునీరు అందేటట్లు చేశారు. అధికారుల ఆదేశాలను బేఖాతర చేస్తూ కొంత మంది రైతులు అన్నాయికుంట తూమును మూసేసి కట్టకు ఉన్న మట్టిని తొలగించి చదును చేసి కబ్జా చేశారు. అన్నాయి కుంట రైతులకు ఎవరో ఒకరు ఏదో రూపంలో కుంట ను కబ్జా చేస్తూ అన్నాయికుంట కింద ఆధారపడ్డ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. కబ్జా చేసిన రైతులపై చర్య తీసుకుంటామని వర్క్ ఇన్స్పెక్టర్ దామోదర్ తెలిపారు.







# పశు వైద్య శిబిరాలను తనిఖీ చేసిన జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బి.పురంధర్





**మధిర, మార్చి 24 (నినాదం):** మధిర మండలంలో ఈ నెల 10వ తారీకు నుండి పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలు ఈరోజు దేశినేని పాలెం, ఆత్కూరు, ఇల్లెందులపాడు, గ్రామాలలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ బి పురంధర్ , మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఉమా కుమారి పశు వైద్య శిబిరాలను సందర్శించి టీకాల నిర్వహణ, టీకా వేసిన తర్వాత పశు వివరాలను ఆన్లైన్లో నమోదు వివరాలను పొందుపరచాలని తెలుపుతూ గ్రామాలలో ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా చేయించాలని, రైతులు తమ ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్ తెలిపి స్టాఫ్ కు సహకరించి ఈ వ్యాధి మహమ్మారిని అరికట్టాలని తెలుపుతూ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండుసార్లు గ్రామాలలో టీకాలు వేయడం జరుగుతుందని, ఈ వ్యాధి పట్ల పశు వులు వ్యాధి నిరోధక శక్తి తగ్గి బలహీనపడి, జ్వరం, సొంగ, గిట్టలు, నోటిలో పుళ్లు ఏర్పడి మేత తీసుకోలేని స్థితిలో ఉంటాయని, దీనివలన వ్యవసాయ యుద్దులు నడవలేవని పరిస్థితుల్లో ఉంటాయని, పాడి పశువుల పాల దిగుబడి తగ్గి ఆర్థికంగా నష్టం చేకూరుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరాలలో పశువైద్య సహాయకులు లక్ష్మణరావు, వి ఎల్ ఓ శశిరేఖ, వి ఎల్ వో కొండలరావు, జే వి ఓ కిరణ్, జె వివో జనతారాణి, వి ఏ యాశ్మీన్, వి ఏ సహాయ సిబ్బంది అరుణ సాయి, చంద్రిక, జానీ బి, కరీమున్, వెంకటేశ్వర్లు, గోపాల మిత్రలు సురేష్ బోస్, ఐవీ కృష్ణ, అప్పారావు, మురళి, వలరాజు వెంకటేశ్వర్లు, గోవిందు పుల్లారావు, రైతులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యంలో కాలానుగుణంగా మహిళా చైతన్యం





**హైదరాబాద్, మార్చి24 (నినాదం):** తెలుగు సాహిత్యంలో కాలానుగుణంగా మహిళా చైతన్యం వెల్లివిరిసిందని జాతీయ సదస్సులో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, పాలకొల్లు , తెలుగు విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నాడు "తెలుగు సాహిత్యం-మహిళా చైతన్యం" అనే అంశంపై జరిగిన ఒకరోజు జాతీయ సదస్సు జరిగింది. ప్రారంభ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి అధ్యక్షత వహించారు. సుమారు నూరు పరిశోధన పత్రాలతో సదస్సు ప్రత్యేక సంచికను కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి ప్రారంభోపన్యాసం చేస్తూ, తెలుగు సాహిత్యంలో మహిళల పాత్ర విశిష్టమైందని, వారి భావవ్యక్తీకరణ సమాజ అభివృద్ధికి దోహదపడిందని తెలిపారు. ప్రాచీన కాలం నుండి ఆధునిక యుగం వరకు మహిళా రచయితలు తమ రచనల ద్వారా సమాజంలో మార్పు తీసుకువచ్చిన విషయాన్ని ఆమె వివరించారు. విద్యార్థులు ఇటువంటి సదస్సుల ద్వారా సాహిత్య అవగాహనను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా మద్రాస్ విశ్వవిద్యాలయం, చెన్నైకు చెందిన ఆచార్య విస్తాలి శంకర్రావు, సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్‌కు చెందిన ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు విచ్చేసి తమ విశిష్ట ప్రసంగాలతో సభను అలరించారు. మహిళా చైతన్యం తెలుగు సాహిత్యంలో ఎలా ప్రతిఫలించిందో, ప్రాచీన కాలం నుండి ఆధునిక సాహిత్యం వరకు మహిళల పాత్ర, వారి భావజాలం, సమాజంపై వారి ప్రభావం వంటి అంశాలను వారు విశదీకరించారు.ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దళిత,అణగారిన వర్గాల మహిళలు తమ సాహిత్యం ద్వారా సామాజిక వివక్షను ఎలా ఎదుర్కొంటున్నారో ఆయన విశ్లేషించారు.ఆచార్య విస్తాలి శంకర్రావు మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ఆది నుంచీ మహిళలు ఏ విధంగా తమ గొంతుకను వినిపించారో , ముఖ్యంగా ప్రాచీన సాహిత్యంలో మహిళల పాత్రను సామాజిక కోణంలో విశ్లేషణ చేయాలన్నారు..సాహిత్యం ద్వారా మహిళా చైతన్యాన్ని పెంపొందించడంలో తెలుగు భాష పోషించిన పాత్రను ఆయన నొక్కి చెప్పారు.మహిళలు కేవలం గృహానికే పరిమితం కాకుండా, విద్యావంతులై సమాజంలో తమ హక్కుల కోసం ఎలా పోరాడాలో సాహిత్య ఆధారాలతో చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. తెలుగు సాహిత్యంలో మహిళల పాత్రను వెలికితీయడంలో ఇటువంటి సదస్సులు ఎంతో ఉపయోగకరమని వక్తలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి, ఆంధ్ర విశ్వవిద్యాలయం రిటైర్డ్ కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఆచార్య ఏ నాగేశ్వరరావు,కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్వీ రంగారావు,జాతీయ సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు వైస్ ప్రిన్సిపల్ శ్రీ టి కృష్ణ, కన్వీనర్ , తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామి,కోకన్వీనర్ డాక్టర్ ఎం రామకృష్ణ, అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ ఉషారాణి,డాక్టర్ వి విజయలక్ష్మి కళాశాలకు చెందిన అధ్యాపకులు ఇతర కళాశాలల కు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యావైద్య రంగాల అభివృద్ధికి
# నిధుల కేటాయింపు హర్షణీయం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**మహాముత్తారం, మార్చి 24(నినాదం):** జిల్లాలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సిఎస్ఆర్ నిధులు కేటాయించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం మహాముత్తారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌డిఎఫ్‌సి సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన స్మార్ట్ గదులు, ఆధునీకీకరించిన మరుగుదొడ్లు, ఎంఆర్‌సి భవనం చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఆటపరికరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి ఈ నిధులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం అవగాహన కల్పించేందుకు హెచ్ డి ఎఫ్ సి ఎక్స్‌పోజర్ విజిట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్, ఎంఆర్ఐ యంత్రాలను హెచ్‌డిఎఫ్‌సి సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సి ఎస్ ఆర్ నిధులు ద్వారా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాలని సూచించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో సిఎస్ఆర్ నిధుల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, హెచ్‌డిఎఫ్‌సి జోనల్ మేనేజర్ రుణాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారి బాబూరావు, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డా. కుమారస్వామి, తహశీల్దార్ శ్రీనివాస రావు, ఎంపిడిఓ.ప్రకాష్, ఎంఈఓ రవీందర్ రెడ్డి, హెచ్‌డిఎఫ్‌సి ఏరియా మేనేజర్ సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ బాబు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు

### మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ

### అమృత్ 2.0 పైప్ లైన్ పనులను పరిశీలించిన చైర్మన్



**సుల్తానాబాద్, మార్చి 24(నినాదం):** వేసే కాలంలో నీటి ఎద్దడి నివారణకు ఎమ్మెల్యే ఆ శీస్సులతో ప్రత్యేక చర్యలు చేపట్టామని మున్సి ప ల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మున్సిపల్ కమిషనర్ ,కౌ న్సిలర్ తో కలిసి పైపులైను పనులను పరిశీలిం చారు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా (99 రోజుల యాక్షన్ ప్లాన్) 11 వ వార్డు యందు ప్రత్యేక పా రిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత్ 2.0 హను మాన్ టెంపుల్ దగ్గరలో గల మెయిన్ ట్యాంక్ నుండి సబ్ ట్యాంకులకు పైప్ లైన్ పనులు ఆయన పరిశీలించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధా కృష్ణ ఆయనతోపాటువైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు ర మేష్, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప , గాజుల రాజ మల్లయ్య , కందునూరి సమత, గరిగె శోభారాణి శ్రీనివాస్,బాకం సాయి కిరణ్ వర ప్రదీప్ తొర్రికొండ ప్రభాకర్, కల్వల శంకరమ్మ, శ్రీమతి అమిరిశెట్టి శ్రావణ,సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ గాదాసు మంజుల రవి తో పాటు మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవును"మనం" టిబినీ అంతం చేయగలం








**మధిర, మార్చి 24 (నినాదం):** మధిర మండల పీ హెచ్ సి దెందుకూరు వైద్యులు డాక్టర్ బి సాయి పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు, అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వేణు మాధవరావు, జిల్లా క్షయ నివారణాధికారి మరియు క్షయ నివారణ అవగాహనలో జాతీయ అవార్డు పొందిన డాక్టర్ వరి కోటి సుబ్బారావు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రపంచం ట్యూబర్ క్యూలో సీస్ (క్షయ నివారణ) దినంలో భాగంగా పీహెచ్సీ దెందుకూరులో వైద్యులు పారామెడికల్ సిబ్బంది గురించి ప్రజా అవగాహన ర్యాలీ చేపట్టినారు. ఈ సందర్భంగా డాక్టర్ పృధ్వి, మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మనం అందరం కలిసి టీవీ జబ్బును అంతం చేయాలి అని జబ్బు గురించి సంపూర్ణంగా వివరించి, కరపత్రాలు పంచి పెట్టినారు. అదేవిధంగా పీహెచ్ సీకి వచ్చిన గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, వయోవృద్ధులకు, టీవీ జబ్బు లక్షణాలు గురించి, మరియు అత్యంత ఖరీదు అయిన టీవీ మందులు తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రధానమంత్రి టీవీ ముక్తభారత్ ప్రోగ్రాం లో భాగంగా గ్రామీణ పట్టణ ప్రాంతాలకు ఆరోగ్య సిబ్బంది ద్వారా ఉచితముగా అందిస్తున్నదని వారు వివరించారు. అదేవిధంగా మడుపల్లి బస్తీ దవాఖాన సిబ్బంది హై స్కూల్ పిల్లలతో ప్రపంచ క్షయ నివారణ దినం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య శృతి, డాక్టర్ సుష్మ , సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు, హెచ్ ఈ ఓ గోవింద్, మడుపల్లి హై స్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ తోట నరసింహారావు, మధిర టిబి యూనిట్ సిబ్బంది మరియు వివిధ పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి కొత్తకోటలో ఘన స్వాగతం

**వనపర్తి ప్రతినిధి, మార్చి 24 (నినాదం) :** తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ హిందూ వాహిని రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది భూమిరెడ్డి రాజ వర్ధన్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందింది. ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు మంగళవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు ఎన్. రామ చంద్ర రావు అజ్జకొల్లులోని రాజవర్ధన్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చిన సందర్భంగా కొత్తకోట లోని చత్రపతి శివాజీ మహారాజ్ చౌరస్తాలో బిజెపి నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభా కర్ రెడ్డి, సబిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి, సీనియర్ నాయకులు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గంధం ప్రవీణ్, మండల అధ్యక్షులు సంద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



బుధవారం, తెలంగాణ
# నినాదం
25 మార్చి 2026
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## జవహర్ నగర్ నూతన
## సీఐ సైదులుకు శుభాకాంక్షల వెల్లువ



**జవహర్‌నగర్ మార్చి 24 (నినాదం):** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సైదులుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయనను పలువురు రాజకీయ, సామాజిక నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్ నూతన సీఐని కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. జవహర్ నగర్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ సీఐ సైదులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి, నేరాల నియంత్రణకు తన వంతు కృషి చేస్తానని, శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి ఆదర్శవంతమైన సమాజ స్థాపనకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాము నాయక్ తదితరులు ఉన్నారు.

## అస్థికల నిమజ్జనానికి వెళ్లి అనంత లోకాలకు
### ఈత రాక చెరువులో మునిగి వ్యక్తి దుర్మరణం



**జవహర్ నగర్, మార్చి 24 (నినాదం):** అస్తికలు కలిపేందుకు వెళ్లిన వ్యక్తి లోతు తెలియక నీట మునిగిపోయి మృతి చెందిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కుంచారం గ్రామంలో గైక్వాడ్ నాగేష్ (45) భార్య సునీత నలుగురు పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. నాగేష్ ఓ ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. జవహర్ నగర్ పరిధిలోని దేవేందర్ నగర్ లో బంధువుల ఇంటికి నాగేష్ వచ్చాడు. దశదినకర్మలో భాగంగా అస్తికలు కలిపేందుకు యాప్రాల్ కౌకూరు చెరువు వద్దకు బంధువులతో కలిసి సోమవారం సాయంత్రం వెళ్ళాడు. అస్తికలు చెరువులో కలిపిన తర్వాత స్నానం చేద్దామని నగేష్ చెరువులోకి దిగాడు. ఈ క్రమంలో లోతు తెలియక పోవడంతో ప్రమాదవశాత్తు చెరువులో పడి గల్లంతయ్యాడు. వెంటనే స్థానికులు జవహర్ నగర్ పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డిఆర్ఎఫ్ బృందాలు మంగళవారం ఉదయం మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ మేరకు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ధావకానకు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వద్దు
### పర్యావరణ రక్షణలో యువత ముందుండాలి
### అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి. శిరీష





**సంగారెడ్డి బ్యూరో, మార్చి 24 (నినాదం):** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరాకరించి పర్యావరణ పరిరక్షణలో యువత ముందుండాలని వక్తలు పిలుపునిచ్చారు. గుమ్మడిదల మండలంలోని మిలీనియం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ప్లాస్టిక్ రహిత జీవన విధానాన్ని అవలంబించేందుకు సంకల్పించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి , సంగారెడ్డి ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ అలవాటును విడనాడండి -- సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు నో చెప్పండి" అనే అంశంపై మంగళవారం గుమ్మడిదల మండలంలోని మిలీనియం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి. శిరీష మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య తీవ్రతను వివరించారు. భారతదేశంలో అమలులో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థ నిర్వహణనియమాలు-2016, 2022లో అమల్లోకి వచ్చిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఎక్స్‌టెండెడ్ ప్రొడ్యూసర్ రెస్పాన్సిబిలిటీ విధానాల ప్రాముఖ్యతను సమగ్రంగా వివరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి, జీవవైవిధ్యానికి కలిగే నష్టాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రతినిధి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించి, పర్యావరణహిత జీవన విధానాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 60 మంది విద్యార్థులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, సిబ్బంది, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరాభివృద్ధిపై ప్రభుత్వ చిత్తశుద్ధి ఏది

### అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించిన
### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నినాదం) :** తెలంగాణ బడ్జెట్ సమావేశాలు 2026 -27 లో భాగంగా ఆరవ రోజు మంగళవారం నిర్వహించిన ప్రశ్నోత్తరాల సమయంలో హైదరాబాద్ నగర అభివృద్ధిపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని - నగర అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ప్రజల గొంతుకై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానందు మాట్లాడుతూ...."ూఎవతీఱఝఱ తీశ్రీఱం ఖతీవ అశ్ర్ శ్రశీశీ ఎవఝబంవ ూఎవతీఱఝ అం తీఱఎష్ట్ర, ఎబ్ ూఎవతీఱఝ అం తీఱఎష్ట్ర ఎవఝబంవ ూఎవతీఱఝఱ తీశ్రీఱం ఖతీవ శ్రశీశీస" అంటూ అమెరికా మాజీ అధ్యక్షులు జాన్ ఎఫ్.కెన్నెడీ రహదారులు, మౌలిక వసతులపై తెలియజేసిన గొప్ప మాటలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి నగరానికి చెందిన ప్రజా ప్రతినిధులందరం కలిసి పెద్దలు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కలిసి వారి మార్గదర్శకత్వంలో నాటి మున్సిపల్ శాఖామంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో సుమారు 47 పనులను, 40 ప్రాజెక్టులను ఎస్ఆర్డిపి అనే కార్యక్రమం ద్వారా పాతబస్తీ తో పాటు నగర శివారు ప్రాంతాలలో ఫ్లై ఓవర్లు, లింక్ రోడ్లతో పాటు అనేక రకాల మౌలిక వసతులు కల్పించి 30 నుండి 40% ట్రాఫిక్ రద్దీని తగ్గించే విధంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిపై బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను గుర్తించి హైదరాబాదు నగర ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు భారీ మెజార్టీతో మళ్లీ గెలిపించారనే విషయాన్ని గుర్తు చేశారు. నేడు హైదరాబాద్ నగర అభివృద్ధి విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఏర్పడిన రెండున్నర ఏళ్లలో కేవలం 120 కోట్లు ఖర్చు పెట్టడాన్ని చూస్తుంటే హైదరాబాద్ నగర అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అర్థమవుతావుందని వాపోయారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి సుమారు 15,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నాలుగు నెలల్లో 120 కోట్ల పనులు చేపడితే మిగిలిన పనులను చేపట్టి పూర్తి చేసేందుకు ఇంకా 100, 120 సంవత్సరాలు పడుతుందా...? అని ప్రశ్నించారు.

హైదరాబాద్ నగరానికి చెందిన ప్రజాప్రతినిధిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ నగర అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నట్లు అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

సంబంధిత మంత్రి సమాధానంలో భాగంగా ప్రకటించిన

1) కుత్బుల్లాపూర్ - పైప్లైన్ రోడ్ వయా సెంట్ ఆంటోనీస్ రోడ్, వెన్నెలగడ్డ.

2) కుత్బుల్లాపూర్ - పైప్లైన్ రోడ్ వయా గోదావరి హోమ్స్ పనులు రద్దయ్యాయి. కానీ రద్దయిన పనులను సభలో పెట్టారంటే ప్రభుత్వానికి నగరాభివృద్ధిపై ఉన్న శ్రద్ధ, అధికారులు ఏ విధంగా పనిచేస్తున్నారో స్పష్టమౌతుందని తెలిపారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలి, ఆ తర్వాత అభివృద్ధి చేయాలి అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటకు ఆచరణలో సంబంధమే లేదు అనేది స్పష్టమౌతుందన్నారు. మంత్రి మరో సమాధానం లో భాగంగా మియాపూర్ - కూకట్పల్లి వై జంక్షన్ పనులు వర్క్ ఇన్ ప్రోగ్రెస్ అని సమాధానం ఇచ్చారు. కానీ అక్కడ కనీసం ఇటుక పెట్టి, పనులు ప్రారంభించిన దాఖలాలు లేవు. మీ మాటల్లోనే ప్రభుత్వ చిత్తశుద్ధి, అధికారుల పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉన్నదో అర్థమవుతుందన్నారు. ప్యాకేజీ రెండు లో భాగంగా 29 కోట్లతో చేపడుతున్న ఎన్.హెచ్ 44 - రామిరెడ్డి నగర్ వయా ఫాక్స్ సాగర్ పనులను 100 ఫీట్ల లింకు రోడ్డుగా రోడ్డు పనులను చేపట్టిన అక్కడ 100 ఫీట్ల రోడ్డుకు సాధ్యం కాదని 40 ఫీట్లకు కుదించమని అడిగినా ఈరోజు వరకు దానిపై ఎలాంటి నిర్ణయం లేదు. హైదరాబాద్ నగరాభివృద్ధిలో భాగంగా బాచుపల్లి చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు 2020, 2021 సంవత్సరంలో శంకుస్థాపన చేసి ప్రారంభమైన ఫ్లై ఓవర్ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల నాలుగు నెలలు గడుస్తున్న పర్యవేక్షణ లేక నత్త నడకన సాగుతున్నాయి. 250 ఫీట్ల విశాలమైన రోడ్డు ఇది. ఇప్పటికే ఈ మార్గంలో 30, 40 అంతస్తుల హై రైజ్ అపార్ట్మెంట్లు వస్తున్నాయి. కానీ ఫ్లైఓవర్ పనులు ఎప్పుడు పూర్తవుతాయో అర్థం కావడం లేదన్నారు. పేట్ బషీరాబాద్ సర్వేనెంబర్ 25/1, సెయింట్ ఆన్స్ స్కూల్ పక్క నుంచి ఎప్పటినుంచో బాట ఉంది. జర్నలిస్టులకు ఇండ్లు వచ్చినాయి, కాలనీలు వెలిసాయి. నగరాభివృద్ధి లో భాగంగా వెనుక వైపు ఉన్న కాలనీలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ రోడ్డును అభివృద్ధి చేద్దామంటే హెచ్ఎండిఏ కమిషనర్ పనులు చేపట్టకుండా అడ్డుపడుతున్నాడు. ఎందుకు అని అడిగితే పొలిటికల్ ప్రెజర్ అంటున్నారు. ఇప్పటికే వాటర్ వర్క్స్ వారు శివరేజ్ పనులు మంజూరు చేసినారు. హెచ్ఎండిఏ కమిషనర్ పనులను ముందుకు సాగనివ్వక పోవడంతో అభివృద్ధి ఆగిపోయింది. దూలపల్లి - కొంపల్లి పనులు పర్యవేక్షణ లేక ముందుకు సాగడం లేదని ఎమ్మెల్యే సభ దృష్టికి తెచ్చారు. బోయిన్ పల్లి - సుచిత్ర - కొంపల్లి - కండ్ల కోయ - మేడ్చల్ ఫ్లై ఓవర్ పనులను ఎన్ హెచ్ ఎ ఐ చేపట్టినా ఏజెన్సీ కాంట్రాక్టర్ మూలంగా ఆగిపోయాయి. ఇప్పటికే 66 సార్లు ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి ఈ పనుల పురోగతిపై ఏనాడు ఎన్ హెచ్ ఎ ఐ అధికారులను, సంబంధిత మంత్రితో సమావేశమై పనుల పురోగతిపై చర్చించలేదని వాపోయారు. హైదరాబాద్ నగరాభివృద్ధిపై నగరంలోని ఎమ్మెల్యేలతో కోఆర్డినేషన్ మీటింగ్ పెట్టాలని మొదటి బడ్జెట్ సమయంలో సీఎం ను అడిగినం. నగరానికి చెందిన ప్రజాప్రతినిధులను అందరిని పిలిపించుకొని మాట్లాడతాం అన్నారు. కానీ ఒక్కసారి కూడా సమావేశం నిర్వహించిన సందర్భమే లేదన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్తూ బిజీగా ఉన్నారేమో, కానీ రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇన్చార్జి మంత్రిగా ఉన్న మీరైనా సమావేశం ఏర్పాటు చేయాలి కదా. మా బాధలు అసెంబ్లీలో వినరు, బయట వినరు, ఓడిపోయిన వాళ్ల పేర్లు బోర్డులపై పెడతారు. సీఎం నిర్లక్ష్యంతోనే హైదరాబాద్ నగర అభివృద్ధి కుంటుపడింది, అందుకు నిదర్శనం మంత్రిగారి సమాధానం లోనే తప్పులు ఉన్నాయి. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే రాజకీయాలను పక్కనపెట్టి ప్రభుత్వం హైదరాబాద్ నగరాభివృద్ధిపై దృష్టి సారించాలని వివరించారు.

## ప్రధాన మంత్రి సూర్య ఘర్
## బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి






- జిల్లా రెవెన్యూ అధికారి చంద్రావతి

**మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 24 (నినాదం):** గృహాలకు శాశ్వత విద్యుత్ పరిష్కారానికి, పర్యావరణ మేలు కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకం కు సంబంధించిన ప్రచారానికి గాను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవిన్యూ అధికారి చంద్రావతి కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రచార వాహనాన్నిజెండా ఊపి ప్రారంభించినారు. కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు లక్ష్యంగా ఏర్పాటైన ఈ పథకం క్రింద గృహ వినియోగదారులు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంటు ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చని ఇట్టి అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఈ పథకాన్ని విస్తృతంగా వినియోగించుకుని విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవాలని, ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు హెల్ప్ డెస్క్ 080-46733622, 46733633 అందుబాటులో ఉంటుందని, టారిఫ్, సబ్సిడీ, అదనపు ఆదాయం లాంటి ఇతర వివరాలకు( డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ పి యం సూర్యగర్ జీవో వి ఇన్) వెబ్సైటు ద్వారా తెలుసుకోవచ్చని రెనెవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజర్ వేణుగోపాల్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి శేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ ఓం ప్రకాష్, విలాస్ రావు, ఆనంద్, సంతోష్, మోహమ్మద్ మజర్ తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 25 చలో కలెక్టరేట్

- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి
- వి.బి.జి.రామ్.జీ చట్టాన్ని రద్దు చేసి ఉపాధిహామీని పాత పద్ధతిలోనే కొనసాగించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సింలు



**సంగారెడ్డి బ్యూరో, మర్చి 23, (నినాదం):** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి గ్రామీణ పేదలకు ఉపాదిని దూరం చేసేందుకే విబిజి రాంజీ ని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నర్సింలు అన్నారు. సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలం పసల్వాది కులబ్ గురు గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నర్సింలు మాట్లాడుతూలి.. 2005లో కేంద్రంలో యూపీఏ వన్ ప్రభుత్వానికి వామపక్షాల మద్దతు ఇవ్వడం వలన ఉపాధి హామీ చట్టం వచ్చిందని, 2006 నుండి 2014 వరకు ఉపాధి హామీ పనుల వల్ల కూలీలకు ఇబ్బందులు లేకుండా కొనసాగాయని అన్నారు. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీని నిర్వీర్యం చేయడం కోసం కుట్రలు పన్నిందని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్ లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కూలీలకు పనిముట్లు ఇవ్వలేదని సమ్మర్ అలవెన్స్ కూడా కట్ చేసిందని దీనికి తోడు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం తీసుకువచ్చి పని ప్రదేశంలో ఐరిష్ తో రెండు పూటల ఫోటోలు తీయాలని, మార్చి 2 నుంచి వ్యక్తిగతంగా ఫోటోలతో హాజరువేయాలని కేంద్ర ప్రభుత్వశీ నిబంధనను పెట్టిందని, కొత్తగా 125 రోజులు పని దినాలు కల్పిస్తామని 3 లక్షల కోట్లు బడ్జెట్ ఇవ్వాల్సింది పోయి 95 వేల కోట్లు బడ్జెట్ పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయించాల్సింది పోయి 60 శాతం కేటాయిస్తానని, రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం నిధుల భారాన్ని మోపి ఉపాధిని ఎత్తేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని అన్నారు. 6 వారాల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండు టెండలో పనిచేస్తున్నటువంటి కూలీలకు బొబ్బలెక్కిన గాయాలైన మెడికల్ కిట్లు లేక పోవడం ఇబ్బందిగా మారిందని అన్నారు. పని ప్రదేశంలో గ్రామ కార్యదర్శులు మంచినీళ్లను ఏర్పాటు చేయాలని జీవోలు ఉన్నప్పటికీ గ్రామ కార్యదర్శులు పట్టించుకోవడంలేదని వెంటనే మంచినీటిని సరఫరా చేయాలని అన్నారు. వికలాంగులకు సపరేటు గ్రూపులను తయారు చేసి వారికి తక్కువ పనితో కూలీని చెల్లించాల్సింది పోయి అందర్నీ కలిపి పనిలో పెట్టడం కరెక్ట్ కాదని అన్నారు. ఉపాధి హామీని రక్షించు కోవడానికి మార్చి 25న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ఉద్యమంలో కూలీలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బి, శ్రీనివాస్ నాయకులు నర్సమ్మ యాదగిరి, మల్లేశం, సురేష్ కమలాంబ సునీత అనిత నేతలు పాల్గొన్నారు.

### శివపార్వతుల ఆశీస్సులు
## అందరిపై ఉండాలి
### చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామేన భీమ్ భరత్



**చేవెళ్ల, మార్చి 24 (నినాదం):** శివపార్వతుల చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ఆకాంక్షించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం కొమరబండ గ్రామంలోని శ్రీ శ్రీ బుగ్గ రామ లింగేశ్వర స్వామి ఆలయం లో ఉగాది పండుగను ప్రస్కరించుకొని శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ జాతరలి ను ఘనంగా కనుల పండువ గా నిర్వహించారు ఈ మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ పరమశివుడి అను గ్రహంతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య పోతుగల్ సర్పంచ్ నర్సింలు షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్ బర్ల యాదయ్య , బందయ్య , వెంకటయ్య , నరేడ్ల గూడ మాజీ సర్పంచ్ ముక్కు రవి కుమార్, బార్క్ వెంకటయ్య , వెంకట్ రెడ్డి , మద్దూరి మల్లేష్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్ , బలరాజ్ , మన్మర్రి సత్యం , అంతరం బుచ్చయ్య, ఎర్రవెల్లి నరసింహ , ఆలయ చైర్మన్ వెంకటయ్య వైస్ చైర్మన్ మాధవ రెడ్డి , గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, అవుసుల రాణి , సత్య నారాయణ , నర్సింలు , బుగ్గయ్య , చెన్నయ్య , బుచ్చయ్య , సత్తయ్య , ఆయా ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి హుండీ
## ఆదాయం రూ.11.5 లక్షలు



**భీమదేవరపల్లి, మార్చి 24 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో మొత్తం రూ.11,50,385 ఆదాయం లభించింది. వరంగల్ జిల్లా ఇన్స్పెక్టర్ అనిల్, దేవస్థానం ఈఓ కిషన్ రావు సమక్షంలో జరిగిన హుండీ లెక్కింపులో నోట్ల రూపంలో రూ.10,47,020, నాణేల రూపంలో రూ.1,03,365 వచ్చినట్లు అధికారులు తెలిపారు. అలాగే 15 విదేశీ కరెన్సీ నోట్లు కూడా హుండీలో లభించాయి. హుండీలో వచ్చిన వెండి, బంగారం వస్తువులను తిరిగి హుండీలోనే భద్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, హరి హర సేవా సమితి హనుమకొండ, శ్రీ శ్రీనివాస సేవా సమితి హనుమకొండ, సరస్వతి సేవా సమితి కొత్తకొండ సభ్యులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ

25 మార్చి 2026


### భారతీయ జనతా పార్టీ

## ఎస్టి మోర్చా మండల కార్యవర్గ సమావేశం..!



**పాలేరు, మార్చి 24( నినాదం):** శంకరగిరి తండ లో ఎస్టి. మోర్చా మండల అధ్యక్షులు తేజవత్ నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ హాజై మాట్లాడుతూ గిరిజన తండల కు ప్రత్యేక నిధులు కేటాయించాలని తండల పై ప్రత్యేక శ్రద్ధ చూయించి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలని గిరిజన గ్రామాలలో ఇళ్ల స్థలాలు లేక చిన్న చిన్న గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం స్థలం కేటాయించి స్థలాలు లేని ఎస్టి.లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాని డిమాండ్ చేయటం జరిగింది భూమి లేని ఎస్టి లకు ప్రభుత్వం 5ఎకరాల భూమి ఇవ్వాలని చదువుకున్న ఎస్టి. పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎస్టి.మహిళలకు ప్రతి నెల 3000.రూపాయలు ఇవ్వాలని గత శాసనసభ ఎన్నికల ముందు ఎస్టీలకు ఇచ్చిన వాగ్దానాలు అన్ని నెరవేర్చాలని ప్రతి తండ కు వాటర్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాని డిమాండ్ చేయటం జరిగింది. ఎస్టిల హక్కుల కొరకు బీజేపీ నిరంతరం పోరాట చేస్తుంది అని ఆయన తెలిపారు ఈ సమావేశంలో ఎస్టి మోర్చా మండల ప్రధానకార్యదర్శి మూడు రమేష్, ఎస్టి మోర్చా మండల ఉపాధ్యక్షులు బానోత్ శ్రీను మండల నాయకులు తేజవత్ హనుమంత్, తేజవత్ సిద్ధార్, బానోత్ పవన్, తేజవత్ గోపీచంద్ బీజేపీ మండల ఉపాధ్యక్షులు కొండా హర్షవర్ధన్, మండల కిసాన్ మోర్చా పుట్ట సత్యనారాయణ, మండల సోషల్ మీడియా ఇంచార్జి కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో డ్రగ్స్ రహిత ప్రగతి ప్రణాళిక..!





**పాలేరు, మార్చి 24( నినాదం):** ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎస్పీ (లా అండ్ ఆర్డర్ ) ప్రసాద్ రావు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాల్సిన యువత.. గంజాయి మత్తులో చిత్తవుతోంది. సరదాగా మొదలవుతున్న గంజాయి అలవాటు వ్యసనంగా మారుతోంది. నిర్మానుష ప్రాంతాలను అడ్డాలుగా మార్చుకుని నిషాలో తూగుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. పై చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాల్సిన యువత గంజాయి వినియోగంతో జీవితాలను అగాధంలోకి నెట్టుకుంటోంది. గంజాయిని పూర్తిగా నిర్మూలిస్తామని ప్రభుత్వం, పోలీసులు చెబుతున్నా వాస్తవరూపం దాల్చడం లేదు. ఇతర రాష్ట్రాల నుంచి భారీగా సరఫరా జరుగుతూనే ఉంది.

ఎన్డీపీఎస్(నార్కోటిక్ (డ్రగ్స్ అండ్ సైకో ట్రోపిక్ సబ్ స్టాన్సెస్) చట్టం ప్రకారం.. గంజాయి కిలో అంతకంటే తక్కువ పరిమాణంతో పట్టుబడితే.. ఆ వ్యక్తిని వినియోగదారుగా పరిగణిస్తూ చట్టంలోని 26, 27 తదితర సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తున్నారు. ఇలాంటి సందర్భాల్లో నేరాభియోగం తక్కువగా ఉండటంతో బెయిల్ వెంటనే లభిస్తోంది. గంజాయితో పట్టుబడినా పెద్ద సమస్య లేకుండా బయటకు వస్తున్నామని భావించే కొందరు మళ్లీ అడ్డదారులు తొక్కుతున్నారు. కొందరు కళాశాల విద్యార్థులూ అందులో ఇరుక్కుంటున్నారు.

**కమీషన్ల ఎర!**

నెట్‌వర్క్ పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్న గంజాయి స్మగ్లర్లు.సరుకు రవాణా కోసం కమీషన్ల ఆశ చూపి.అమాయకులను ఈ దందాలోకి లాగుతున్నారు. ప్రధానంగా కళాశాలల విద్యార్థులను అందుకోసం ఎంపిక చేసుకుంటున్నారు. రహస్యంగా గంజాయి తీసుకొస్తే కమీషన్ ముట్టజెబుతున్నట్టు సమాచారం.

విశ్వసనీయ సమాచారం ఆధారంగా అడపాదడపా గంజాయి విక్రయిస్తున్న వారిని పట్టుకోవడం తప్పితే.ఆ దందా వెనకున్న బడా వ్యాపారుల పై పోలీసులము దృష్టి పెడుతున్నామని గంజాయి ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది.? రవాణాకు సహకరిస్తున్నది ఎవరు.? అన్నది గుర్తిస్తేనే పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడే అవకాశముంది. అసలు మూలాలకు అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకుంటున్నామని అమాయక యువత, విద్యార్థులు, ప్రజలు మత్తు బారినపడకుండా ఉండే అవకాశముంది. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి పెద్దమొత్తంలో కొనుగోలు చేసి తీసుకొచ్చే వారిని గుర్తించడంతోపాటు స్మగ్లర్ల గొలుసు కట్టును తెగ్గొట్టాల్సి అవసరం ఉంది.

**పట్టణంలో మత్తు వ్యాపారం ఇలా..**

గంజాయికి అలవాటు పడుతున్న యువత,గంజాయితోపాటు గంజాయి చాక్లెట్లు, 2304 టాబ్లెట్లు సైతం లభించడం ఆందోళనకు గురిచేస్తుంది.

**మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపుతాం**

మత్తు పదార్థాలను సేవించడం, క్రయవిక్రయాలు జరిపే వారిపై ఉక్కుపాదం మోపుతాం. గంజాయి సేవించడం ద్వారా శరీరంలో మానసిక మార్పులు వస్తాయన్న అపోహతో చాలామంది విద్యార్థులు అలవాటు చేసుకుంటున్నారు. అలాంటి అపోహలకు పోకుండా చదువుపై శ్రద్ధ పెట్టాలి.మాదకద్రవ్యాలకు అలవాటు పడిన అనేక మందికి కౌన్సెలింగ్ నిర్వహించి వారిలో మార్పు తీసుకొచ్చాం. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటాం.గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి. మత్తు పదార్థాలపై విద్యార్థులతోపాటు తల్లిదండ్రులకు అవగాహన సదస్సులు,నిర్వహించాల్సిన అవసరముంది. యువత పెడదారి పట్టకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ,టీశీ, డి.ఎస్.పి లక్ష్మి ఖమ్మం రూరల్ ఏసిపి, తిరుపతిరెడ్డి, కూసుమంచి సీఐ సంజీవ్, నేలకొండపల్లి ఎస్సై, పి సంతోష్, మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కృషితో మౌలిక వసతుల అభివృద్ధి**

**ప్రజల్లో హర్షం**



**నల్లబెల్లి, మార్చి 24 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రాంపూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మంజూరు చేసిన ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం విశేషం.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి చేతుల మీదుగా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో రహదారి సౌకర్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు సమర్థవంతంగా వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్, కిసాన్ సెల్ మండలం అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ జ్యోతి, మండలం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాలోత్ మోహన్, రాంపూర్ గ్రామ అధ్యక్షుడు సంపత్ రావు, మేడపల్లి గ్రామ అధ్యక్షుడు వెంకన్న, గొల్లపల్లి గ్రామ అధ్యక్షుడు నాగరాజు, నారక్కపేట గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, నాయకులు సట్ల ఎల్లన్న, సదీ, మంద చింటూ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి పనుల ప్రారంభాన్ని స్వాగతిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఇది కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు.

## క్షయ వ్యాధి బారిన పడకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**షాపూర్ నగర్ మార్కెట్‌లో క్షయ వ్యాధి (టిబి) పై అవగాహన సదస్సులో పుప్పాల భాస్కర్**





**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్ నగర్ డివిజన్ మార్కెట్ ప్రాంతంలో మంగళవారం క్షయ వ్యాధి (టీబి ) నివారణపై ప్రత్యేక అవగాహన సదస్సు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి నర్సింగ్ ఇన్స్టిట్యూషన్స్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు జిహెచ్ఎంసి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ సమాజంలో క్షయ వ్యాధి పట్ల ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని సూచించారు. క్షయ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు. మల్లారెడ్డి నర్సింగ్ కాలేజీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ఒక ప్రదర్శన ( స్కిట్) ద్వారా క్షయ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం ప్రాముఖ్యతను ప్రజలకు కళ్ళకు కట్టినట్లు వివరించారు. టీబీ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడం వల్ల ప్రాణాపాయం తప్పుతుందని విద్యార్థులు వివరించారు.నర్సింగ్ విద్యార్థుల స్కిట్ మార్కెట్‌కు వచ్చిన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజీ ఇంచార్జి డాక్టర్ బాలసుబ్రమణ్యం, అరుణ, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, ముకుంద రావు, రవికుమార్, సాజిద్, సంజీవ, షాబుద్దీన్, జుబేర్, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు పట్ల న్యాయవాదుల హర్షం



**చేవెళ్ళ, మార్చి 24(నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ కేంద్రం లోని చేవెళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు" కు కాబినేట్ ఆమోదం తెలుపడం తో స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.గతం లో అడ్వకేట్ ల హత్యలతో న్యాయవాధుల రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టాలు తీసుకురావాలని పోరాటం చేసినప్పటికి ఇప్పటి వరకు ఎలాంటి ఉపయోగం లేకపోగా నిత్యం ఇలాంటి దాడులు ఎక్కువ కావడమే కాకుండా కొన్ని రోజుల క్రితం చేవెళ్ల కోర్ట్ లో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్ స్వప్న హత్య జరగడం తో చేవెళ్ల లో పెద్ద ఎత్తున ర్యాలీ చేయడం తో పాటు ఆమన్గల్ బార్ అసోసియేషన్ వారి ప్రోత్బలం తో అసెంబ్లీ నీ ముట్టడించడమే కాకుండా న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరాహార దీక్షలు చేపట్టారు.దీంతో రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు కు ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మధుసూదన్ రెడ్డి, సురేందర్, గీతా వనజాక్షి, మాధురి, జైపాల్ లు మాట్లాడుతూ చాలా రోజుల నుండి న్యాయవాధులపై జరుగుతున్న దాడులకు, హత్య లకు ఈ రోజు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లు ను కేబినెట్ ఆమోదించడం హర్షించ దగిన విషయం అని అన్నారు. గతం లో వామన రావు దంపతుల హత్య జరిగినప్పుడే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వకేట్ ల ప్రొటెక్షన్ గురించి ఆలోచించినట్లు అయితే ఈ రోజు స్వప్న లాంటి పలువురు న్యాయవాదుల ప్రాణాలు పోయేవి కాదు అని అన్నారు. ఇప్పటికైనా అడ్వకేట్ ల సమస్యలను తెలుసుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మా అడ్వకేట్ ల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము అని అన్నారు. న్యాయవాదులు శ్రీనివాస్,చౌక్కంపేట రవీందర్ మాట్లాడుతూ స్వప్న హత్య చాలా బాధాకరమైన విషయం ఈ రోజు ఆమె హత్య తో చేవెళ్ల న్యాయవాదులు ఏకమై అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ఆమోదించడం లో కీలక పాత్ర పోషించారు అని, స్వప్న హత్య కు కారణమైన వ్యక్తులకి ఏ న్యాయవాది కూడా బెయిల్ ఇవ్వకూడదు అని, వారికి కఠినమైన శిక్ష పడితేనే అడ్వకేట్ స్వప్న ఆత్మ కి శాంతి చేకూరుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో చేవెళ్ల బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మొకరం నర్సిములు,స్పోర్ట్స్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ తలారి ప్రకాశం,ప్రదీప్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్తియాడి జాతర మహోత్సవం

**భోగ్ బండారో, ప్రత్యేక పూజలతో భక్తుల సందడి**

**గ్రామ ఐక్యతకు నిదర్శనం**



**నల్లబెల్లి, మార్చి 24 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సత్తియాడి ఆలయంలో జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు గ్రామ ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, భోగ్ బండారో నైవేద్యాలను సమర్పించారు. గ్రామ సర్పంచ్ జాటోత్ రవి చిన్నా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి భావనతో పాటు గ్రామ ఐక్యతను ప్రతిబింబించింది. గ్రామ అభివృద్ధి, శాంతి,వి సౌభ్రాతృత్వం కోసం భక్తులు సమిష్టిగా ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ అజ్మీరా సీతారామ్ నాయక్, డా. ఉదయ్ సింగ్, జాటోత్ హార్జీ నాయక్ (డి ఈ)( ఎంపీటీసీ అజ్మీరా లక్ష్మి సామ్య పాల్గొన్నారు. అజ్మీరా బాల్య టీచర్, జరుపుల లక్ష్మి కొమ్మాలు, జరుపుల లత (మాజీ ఉపసర్పంచ్), అజ్మీరా రాజు, జాటోత్ రాములు, అజ్మీరా ముంగలి, అజ్మీరా అరుణ, అజ్మీరా విజయ్, సునీల్, జరుపుల స్వామి, బానోత్ తిరుపతి, సారయ్య, తరుణ్, రామల్ తదితరులు హాజరయ్యారు.జాతర సందర్భంగా ఆలయం పరిసరాలు భక్తులతో నిండిపోయి పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించారు. భోగ్ బండారో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ సత్తియాడి దేవుని కృపతో గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## రుద్రగూడెంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


- **వైద్య ఖర్చులకు ఆర్థిక భరోసా**
- **నలుగురు లబ్ధిదారులకు సహాయం**



**నల్లబెల్లి, మార్చి 24 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చికిత్సల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న నాలుగు కుటుంబాలకు సహాయం అందించారు.ఈ సందర్భంగా రఘుసాల రవికి రూ.38,000, అనుముల లింగారెడ్డికి రూ.9,500, మల్లడి నితిన్ రెడ్డికి రూ.8,500, మేకల గీతికకు రూ.58,000 మొత్తాలను చెక్కుల రూపంలో అందజేశారు. వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం అందించిన ఈ సహాయం లబ్ధిదారులకు ఉపశమనంగా నిలిచింది. రుద్రగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజ్మీర తిరుపతి, క్లస్టర్ ఇంచార్జ్ మామిండ్ల రాజిరెడ్డి చేతుల మీదుగా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో తమ కట్టుబాటును వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గాదె కర్ణాకర్, మంద లింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బైకని శివకోటి, రఘుసాల హనుమంత్ బయ్య కుమార్,అంబారగొండ రాజు, యూత్ అధ్యక్షుడు వక్కల అయ్యప్ప, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎలుకపెల్లి చింటు, అజ్మీర రాజేందర్, వక్కల రమేష్, తూముల రవి, గద్దల సురేష్, ఎలుకపెల్లి మధు, ఆకుల సందీప్, రాములు, సారంగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అవసర సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన ఆర్థిక సాయం తమకు ఎంతో తోడ్పాటుగా నిలిచిందని తెలిపారు. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## జర్నలిస్ట్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

**కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, మార్చి 24 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట జర్నలిస్టు కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంతు రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో జర్నలిస్టు కాలనీవాసులు సమస్యల పరిష్కారానికి సహకరించాలని హనుమంత రెడ్డిని అభ్యర్థించారు. ప్రధానంగా జర్నలిస్టు కాలనీలో 2010 సంవత్సరంలో వేసిన భూగర్భ డ్రైనేజీ లైన్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ప్రతిరోజు లీకేజీలు అవుతూ రోడ్లపై పొంగిపొర్లుతున్నాయని జర్నలిస్టు కాలనీవాసులు హనుమంత రెడ్డికి వివరించారు. పురాతన డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మార్చి వేయించి నూతన డ్రైనేజీ పైపులైన్ల ను ఏర్పాటు చేసేందుకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. 2007లో ఏర్పాటైన జర్నలిస్టు కాలనీ వాసులకు సామాజిక అవసరాల కొరకు ఎలాంటి స్థలం కేటాయించలేదని, కాబట్టి కాలనీ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ 334లో కమ్యూనిటీ హాల్, శ్రీ లక్ష్మి గణపతి ఆలయములకు శాశ్వతంగా స్థల కేటాయింపుల విషయమై చొరవ తీసుకోవాలని జర్నలిస్టు కాలనీవాసులు కోరారు. శ్రీరామనవమి సందర్భంగా కాలనీలో జరగనున్న కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ 2007 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టు కాలనీ ఏర్పాటు చేసిందని, కాలనీలో ప్రధానమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొలను హనుమంత్ రెడ్డిని కలిసిన వారిలో కాలనీ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ రావు, వార్త ఎ.గోవింద రావు , దేవేందర్ గుప్తా, భవ్య టీవీ సత్యనారాయణ, రమేష్, కృష్ణారావు,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా మల్కాజిగిరి మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

- **నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా చల్లా లీలావతి, పి.మంగ**



**మల్కాజిగిరి, మార్చి 24 (నినాదం):** ఐద్వా మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఐద్వా మల్కాజిగిరి మండల జనరల్ బాడీ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం వినోద పాల్గొన్నారు. అనంతరం జనరల్ బాడీలో నూతన మండల కమిటీని ప్రతిపాదనంచుకోని, కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐద్వా మల్కాజిగిరి మండల అధ్యక్షురాలుగా చల్లా లీలావతి, ప్రధాన కార్యదర్శిగా పిట్టల, మంగ, కోశాధికారిగా ఎస్ రాజలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా బి లలిత నజీమా, సహాయ కార్యదర్శిగా సిహెచ్ జ్యోతి, ఎస్ దీప,కమిటీ సభ్యులుగా బి మీనా కుమారి, ఎ లత, ఎస్ శోభ,బి సునంద, జే అరుణ, బి పున్నమ్మ, ఎస్ అనిత, పద్మ, సత్యవతి, నరసమ్మ,సుక్కమ్మ, సుజాత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎం వినోద మాట్లాడుతూ ఈ కమిటీ నిరంతరం మహిళల సమస్యలు తీసుకొని అండగా నిలబడాలని,రాష్ట్ర ప్రభుత్వం ఆర్గ్యారంటీలు అమలు చేయాలని కొత్త పెన్షన్లు రాక చాలా మంది మహిళలు ఒంటరి మహిళలు వితంతు మహిళలు వృద్ధాప్య పెన్షన్లు మహిళలు వికలాంగులలు వీరందరికీ పించన్లు రాక ఎదురుచూస్తున్నారు సీఎం వెంటనే అసెంబ్లీలో పించన్లు వచ్చేలాగా తీసుకోవాలని కోరారు. ఉచిత కరెంటు అందరికీ అందడం లేదని,పేదల కందేలాగా చూడాలని,మహిళలకు 2500 మహాలక్ష్మి పథకం ఎంతవరకు ఊసేలేదు సాధికారిక చేస్తానంటున్నారు.అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐద్వా మల్కాజిగిరి మండల అధ్యక్ష, కార్యదర్శులు చల్లా లీలావతి, పి మంగా లు మాట్లాడుతూ యుద్ధాలతో గ్యాస్ పెట్రోలు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఆ ప్రభావము ప్రజల పైన చాలా పడిందని, చాలామందికి గ్యాస్ అందటం లేదని, ఉద్యోగానికి పోయే వారికి పెట్రోల్ దొరకట్లేదని, ఆటోలు నడిపించుకునే వాళ్లకు గ్యాస్ దొరకట్లేదని ఇది మన దేశంలో విపెద్ద ప్రమాదంలో ఉన్న పరిస్థితి ఈ ప్రమాదం నుంచి బయటపడేలాగా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పద్మ, సత్యవతి, శోభ, నరసమ్మ, లత, పున్నమ్మ, అనిత, గాయత్రి అరుణ, సుజాత, సునందా సుక్కమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పురపాలిక వార్షిక బడ్జెట్‌కు ఆమోదం



**దుబ్బాక, మార్చి 24 (నినాదం):** దుబ్బాక పురపాలిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌కు పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సమావేశానికి జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) అబ్దుల్ హమీద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పురపాలిక చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత అధ్యక్షతన సమావేశం జరిగింది.పురపాలిక సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రకారం మొత్తం అంచనా ఆదాయం రూ.40.38 కోట్లు కాగా, అంచనా వ్యయం రూ.40.17 కోట్లు. దీంతో రూ.21 లక్షల మిగులు బడ్జెట్‌గా ప్రతిపాదించారు. సాధారణ నిధుల కింద ఆదాయం రూ.5.48 కోట్లు, వ్యయం కూడా అదే మొత్తంగా అంచనా వేశారు.అదనంగా, గ్రీన్ బడ్జెట్ కింద మొత్తం సాధారణ నిధులలో 10 శాతం, అంటే రూ.54.8 లక్షలను కేటాయించారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆదాయ వనరులను పెంచాల్సిన అవసరం ఉందని అబ్దుల్ హమీద్ సూచించారు.ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పురపాలిక కమిషనర్ రమేష్ కుమార్, వైస్ చైర్మన్ ఆస సులోచన, మేనేజర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.